జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 89 | హైదరాబాద్, జూన్ 13 మంగళవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## రూ.లక్ష సహాయం కాదు...

# బిసి బంధు కావాలి

- ఎన్నికల్లో గెలవడం కోసం లక్ష రూపాయల తో బిసీలకు ఎర
- 117 కులాలు ఉన్న బిసిల లో 14 కులాలకే ప్రాధాన్యత
- ఐక్యం గా ఉన్న వృత్తి కులాలను విభజించి పాలించే కుట్ర
- ఏడేళ్లుగా బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయ లేదు
- బీసీ బంధు అమలు చేసి ఒక్కో కుటుంబానికి ఐదు లక్షలు ఇవ్వాలి
- ముఖ్యమంత్రి కేసీఆర్ పై మండిపడుతున్న బిసి నేతలు




కామెర వెంకటస్వామి, మంచిర్యాల బ్యూరో

(“ బీసీల్లో కుల వృత్తులు చేసుకుని జీవించే వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీసీలు పెదవి విరుస్తున్నారు. రూ. లక్ష కాదు. బిసి బంధు ప్రకటించి కనీసం ఐదు లక్షల సహాయం అందించాలంటూ బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు” )

2



## ప్రజలారా...

# మీరే సమాధానం చెప్పండి..

## ధరణిపై సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

## గద్వాల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీసును ప్రారంభించిన సీఎం కేసీఆర్






గద్వాల: గద్వాలలో నిర్వహించిన ప్రగతి నివేదన సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. గతంలో పాలమూరు నుంచి వలస వెళ్లేవారని.. ఇప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి పాలమూరుకు తరలివస్తున్నారని చెప్పారు. అయితే ఇటీవల ధరణిపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో సీఎం దీనిపై స్పందించారు. ఎప్పుడు కూడా ప్రజల గురించి ఆలోచించని వాళు ధరణిని తీసేస్తామని.. బంగాళ ఖాతంలో కలిపేస్తామని మాట్లాడుతున్నారని విమర్శించారు. ధరణి వల్ల రైతు బంధు నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ అవుతున్నాయని తెలిపారు. అనుకోకుండా ఒకవేళ రైతు మరణిస్తే రూ. 5 లక్షల బీమా సొమ్ము పదిరోజుల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో పడుతున్నాయని చెప్పారు. ఏదైన రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ధరణి వల్ల పది నిమిషాల్లోనే పూర్తవుతుందని.. మూడేళ్ల పాటు కష్టపడి ధరణిని తీసుకొస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ధరణి వద్దనే వాళ్లకు మీరే సమాధానం చెప్పాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. 24 గంటల కరెంట్, రైతు బంధు, ఇతర సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ భారాసనే గెలిపించాలని కోరారు. అంతకుముందు గద్వాల సమీకృత కలెక్టర్ భవన ప్రారంభోత్సవంలో మాట్లాడిన కేసీఆర్.. దేశంలోని పెద్ద రాష్ట్రాలతో పోటీ పడుతూ ఇవాళ తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. (మిగతా 2లో..)

## హర్యానాలో హైవేను దిగ్బంధించిన రైతులు

కురుక్షేత్ర: పొద్దుతిరుగుడు పంటకు కనీస మద్దతు ధరను కల్పించాలని కోరుతూ హర్యానాలో రైతులు ధర్నా చేపట్టారు. కురుక్షేత్రలోని జాతీయ రహదారి 44పై పిప్లీ వద్ద రోడ్డును బ్లాక్ చేశారు. పొద్దుతిరుగుడును ఎంఎస్పీ ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయకుంటే అప్పుడు భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపడుతామని రైతులు వార్నింగ్ ఇచ్చారు. హర్యానా, పంజాబ్, యూపీ రైతు నేతలు కురుక్షేత్రలోని పిప్లీ వ్యవసాయ మార్కెట్‌కు భారీగా తరలివచ్చారు. ఎంఎస్పీ దిలావో, కిసాన్ బచావో నినాదంతో రైతులు ధర్నా నిర్వహించారు. రెజ్లర్ భజరంగ్ పూనియా, రైతు నేత రాకేశ్ తికాయత్‌లు రైతు మహాపంచాయత్‌కు హాజరయ్యారు. జాతీయ హైవేను బ్లాక్ చేసిన రైతుల్ని అరెస్టు చేశారని, వారిని ప్రభుత్వం రిలీజ్ చేయాలని తికాయత్ తెలిపారు. పంటకు ఎంఎస్పీ ఇవ్వాలని, లేదంటే ప్రపంచవ్యాప్తంగా ధర్నాలు ఉంటాయన్నారు.

# కృష్ణాలో అవే వాటాలు..

## బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులే ఫైనల్



హైదరాబాద్,అమరావతి,: ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కృష్ణా జలాల పున:పంపిణీపై కేంద్ర జలశక్తి 2023-24 నీటి సంవత్సరంలోనూ ఎలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం కనబడటం లేదు. 50:50 ప్రాతిపదికన కృష్ణా జలాలను పంపిణీ చేయాలని తెలంగాణ పట్టుబడుతున్నప్పటికీ బచావత్ ‘ట్రిబ్యునల్ ను అనుసరించి 66:34 నిష్పత్తినే కొనసాగించాలని నిర్ణయించినట్టు సమాచారం. వేసవికాలం పూర్తయి నైరుతి రుతుపవనాలు ప్రవేశించే సమయం దగ్గర పడుతుంటంతో ఎగువన వర్షాలు పడితే కృష్ణాలో ప్రధాన ఉమ్మడి సాగు నీటి ప్రాజెక్టుగా ఉన్న శ్రీశైలంకు వరదలు వచ్చే సమయం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలో కృష్ణా జలాల్లో వాటాలను తేల్చాలని రెండు రాష్ట్రాలు పట్టుబడుతున్నాయి. దీనిపై గత ఏడాది దీనిపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఆధ్వర్యంలో రిజర్వాయర్ మేనేజ్ మెంట్ కమిటీ(ఆర్ఎంసీ) ఏర్పాటయింది. రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ లతో పాటు జెన్ కో ఉన్నతాధికారులు కూడా సభ్యులుగా ఉన్నారు. గత ఏడాది నుంచి ఈ సంవత్సరం ఏప్రిల్ వరకు అనేకసార్లు ఆర్ఎంసీ సమావేశమైనా కృష్ణా జలాల పంపిణీపై ఏకాభిప్రాయం కుదరలేదు. 50:50 నిష్పత్తిపై తెలంగాణ పట్టుబడుతుండగా, ఏపీ ససేమిరా అంటోంది. రాష్ట్ర పునర్విభజన అనంతరం బచావత్ ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం ప్రాజెక్టులు, ఆయకట్టు ప్రాతిపదికన రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన రాతపూర్వక ఒప్పందాలను తిరగదోడటం చట్టరీత్యా సాధ్యం కాదని ఏపీ స్పష్టం చేస్తోంది. పునర్విభజన అనంతరం 2015 జూలై 19న కేంద్ర జలశక్తి ముందు కృష్ణా జలాల్లో 66:34 నిష్పత్తి వాటాలపై ఏపీతో పాటు తెలంగాణ అధికారులు సంతకాలు చేశారు. ఈ మేరకు బచావత్ ట్రైబ్యునల్ ప్రాజెక్టుల వారీగా చేసిన కేటాయింపుల గణాంకాలను లెక్కకట్టి ఏపీకి 512.04 టీఎంసీలు, తెలంగాణకు 298.96 టీఎంసీలు కేటాయించారు.

# వ్యూహం మార్చిన కమల నాథులు..

## తెలంగాణ, రాజస్థాన్‌లపై ప్రత్యేక దృష్టి.. అమిత్ షా పర్యటన కీలకం!




హైదరాబాద్: కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ అధినాయకత్వం వ్యూహం మార్చింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా కసరత్తు చేస్తోంది. కేవలం జాతీయ నాయకత్వం బలంగా ఉంటే సరిపోదని, జాతీయ అంశాల ఆధారంగా అసెంబ్లీ ఎన్నికలను గెలవలేమని గ్రహించారు కమలనాథులు. రాష్ట్రాల నాయకత్వంలో నెలకొన్న పొరపొచ్చాలు, మనస్పర్థలు, విబేధాలను పరిష్కరించి ఎన్నికల యుద్ధానికి సిద్ధం చేయాలని భావిస్తోంది అధిష్టానం. మరికొద్ది నెలల్లో తెలంగాణ, మిజోరాంతో పాటు చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లో అంతర్గత విబేధాలు, వర్గాలు ఉన్నాయని అధిష్టానం గ్రహించింది. వీటిని తక్షణమే సరిదిద్దకపోతే ఎన్నికల్లో దెబ్బతినే ప్రమాదం ఉందని భావిస్తోంది. దానికి అనుగుణంగా కార్యాచరణకు దిగింది. తెలంగాణలో రాష్ట్ర అధ్యక్షుడు, పార్టీలో సీనియర్లు, ఇతర పార్టీల నుంచి వచ్చి పార్టీలో కొత్తగా చేరినవారికి మధ్య అంతరాలు అధిష్టానానికి తలనొప్పిగా మారాయి. పార్టీలో అంతర్గత విబేధాలు నానాటికీ పెరుగుతున్నాయి. పార్టీలో కొత్తగా చేరినవారికి రాష్ట్ర నాయకత్వం ప్రాధాన్యత ఇవ్వడం లేదని కొందరు, బండి సంజయ్ ఇంకా పరిణితి చెందాల్సి ఉందని మరికొందరు.. ఇలా తలా ఒక విధంగా అధిష్టానం దగ్గర తమ వాదన వినిపిస్తూ వచ్చారు. (మిగతా 2లో..)

జై భీమ్

బహుజనులు అంటే ఎవరు?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే

ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం సాధించడమే

ఆలోచించండి!
➤2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO ) వారు కులాల జనాభా నిష్పతి
➤BC 41%,SC 20%, ST 9%, OC 30%
➤ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%, ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది

50% రిప్రజెంటేషన్
మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం

బీసీలను సీఎం చెయ్యాలి
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం
అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం

మనం గెలవాలంటే MAM ను ఆచరించాలి
MAM అంటే
M : ఆశయా లకు, నీకు ,మద్దతు ఇచ్చే వాళ్ళని మెంబర్స్ గా చేసుకోవాలి, నిన్ను ఇష్టపడే వాళ్ళని నాయకుడిగా నామినేట్ చేయాలి
A : నిన్ను నీ కమిటీలను కాపాడటానికి అడ్వకేట్స్ కమిటీని పెట్టాలి
M : నిన్ను ప్రపంచానికి పరిచయం చేసి నాయకుడుగా గెలిపించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మీ చేతిలో ఉండాలి

5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా MLC గా ఉండాలని సమర్థిస్తుంది

కుల రహిత సమాజం
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోరుకున్న కులరహిత సమాజం కోరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్ధతు.

శివ భాగ్య రావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

## టీ కాంగ్రెస్ లో సీట్ల లొల్లి..



హైదరాబాద్, జూన్ 12, :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ?కాంగ్రెస్‌లో టికెట్ల హడావుడి మొదలైంది. ఆశావహులు గ్రౌండ్ వర్క్ మొదలుపెట్టారు. అగ్ర నాయకుల వద్ద అటెండెన్స్ కూడా వేసుకుంటున్నారు. అయితే పార్టీ కోసం పని చేసిన వారికి టికెట్లు ఇవ్వాలన్న చర్చను?సీనియర్ నేతలు తెర మీదికి తీసుకొచ్చారట. గడిచిన 10 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన జిల్లా అధ్యక్షులకు టికెట్లు ఇస్తారా..? లేదా ? అనే ప్రశ్నలు వస్తున్నాయ్. పార్టీ కోసం పని చేయండి? టికెట్లు ఇస్తామని చెప్తున్నా? పూర్తి స్థాయిలో డిసిసిలకు టికెట్లు ఇచ్చే అవకాశాలు కనిపించట్లేదు. చాలా మంది డిసిసిలు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. డీసీసీలకు టికెట్లు ఇచ్చే అంశంపై?పార్టీలో భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. డిసిసి అధ్యక్షుడిగా కొనసాగుతూ?గతంలో పోటీ చేసిన వాళ్లు ఒకరిద్దరు మినహా మిగిలిన వారికి టికెట్లు ఇవ్వడం అంత ఈజీ కాదట. 35 మంది డిసిసి అధ్యక్షుల్లో?28 మందికి టికెట్లు వచ్చే అవకాశం లేదని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది.జిల్లా అధ్యక్షులు నలుగురైదుగురు చాలా సీరియస్‌గా టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. నాయిని రాజేందర్.. వరంగల్ వెస్ట్ నియోజకవర్గం కోసం చాలా రోజులుగా పనిచేస్తున్నారు. 2018 ఎన్నికల్లోనే టికెట్ కోసం ప్రయత్నించారు. పొత్తులో భాగంగా నాయనికి టికెట్ రాలేదు. దీంతో ఈసారైనా టికెట్ వస్తుందని ఆశతో వర్క్అౌట్ చేసుకుంటున్నారు. మరో డిసిసి అధ్యక్షురాలు సురేఖ.. మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు భార్య?మంచిర్యాల నియోజకవర్గం సీటును ఆశిస్తున్నారు. మేడ్చల్ డీసీసీ నందికంటి శ్రీధర్, వికారాబాద్ అధ్యక్షుడు పరిగి రామ్మోహన్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేసేందుకు తహతహలాడుతున్నారట. మాజీ ఎమ్మెల్యే కోటాలో ఆయనకు టికెట్‌కు ఇబ్బంది లేదటసికింద్రాబాద్ డీసీసీ అనిల్?ముషీరాబాద్‌లో 2018 ఎన్నికల్లో పోటీ చేశారు. వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచి..అంజన్‌కుమార్ యాదవ్ చేస్తారనే ప్రచారం నడుస్తోంది. ఖైరతాబాద్ డీసీసీ రోహిన్ రెడ్డి కూడా టికెట్‌ను ఆశిస్తున్నారు. 2018లో టికెట్ ఆఖరి నిమిషంలో చేజారింది. ఈ సారి టికెట్ తనదేనని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్‌రెడ్డికి సన్నిహితుడనే పేరుంది. సిద్దిపేట డీసీసీ నర్సారెడ్డి కూడా గజ్వేల్ సీటు తనదేనంటున్నారు. డీసీసీ అయినప్పటి నుంచి నియోజకవర్గంలో కనపడటం లేదని ప్రత్యర్థులు పార్టీకి ఫిర్యాదులు చేస్తున్నారు. మెదక్ డీసీసీ తిరుపతి రెడ్డి ఇటీవలే పీసీసీని కలిశారు. భద్రాచలం డీసీసీ, ఎమ్మెల్యే పొడెం వీరయ్య సిట్టింగ్ కాబట్టి డోకా లేదు. భువనగిరి అధ్యక్షుడు అనిల్‌కు పార్టీ హామీ ఇచ్చినట్టు ప్రచారం నడుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్‌లో డిసిసి అధ్యక్షులకు టికెట్లు వస్తాయా ? అధ్యక్షులకు టికెట్లు ఇవ్వాలనుకుంటే?దేన్ని పరిగణలోకి తీసుకుంటారన్న చర్చ జోరుగా సాగుతోంది. కొత్తగా పోటీ చేయాలనుకునే వారికి మాత్రం టికెట్ అంత ఈజీ కాదని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి..

## రైతుల ఆదాయమే..
# ప్రచారస్త్రాం...

నిజామాబాద్, జూన్ 12, :లంగాణలో ఎన్నికల నగారా మరికొన్ని నెలల్లో మోగనుంది. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు పొలిటికల్ యాక్టివిటీస్‌ని ఓ రేంజ్‌లో పెంచేశాయి. రెండు సార్లు అధికారాన్ని దక్కించుకున్న బీఆర్ఎస్ పార్టీ సైతం ఇప్పటికే ఆత్మీయ సమ్మేళనాల పేరిట రంగంలోకి దిగింది. అయితే కేసీఆర్ మాత్రం రెండు దఫాలుగా సెంటిమెంట్‌నే ప్రధాన అస్త్రంగా వాడుకున్నారు.తొలి దఫాలో తెలంగాణ సెంటిమెంట్ వర్క్ అవుట్ చేశారు. మన రాష్ట్రంలో మన పార్టీ అధికారంలో రావాలని పొలిటికల్ స్పీచ్‌ల్లో చెప్పుకుంటూ వచ్చారు. రిజల్ట్స్ సైతం కలిసొచ్చి తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా సీఎం పీఠంపై కేసీఆర్ కూర్చున్నారు. రెండో దఫాలో చంద్రబాబు, కాంగ్రెస్‌తో కలవడంతో మళ్లీ ఆంధ్ర వాళ్లు మనల్ని పరిపాలించాల్నా అంటూ సెంటిమెంట్ రాజేశారు. దీంతో 2018లో సైతం భారీ మెజార్టీలో అధికారంలోకి వచ్చారుఇటీవల జరిగిన వరుస బహిరంగ సభల్లో కాంగ్రెస్‌ను టార్గెట్ చేసిన కేసీఆర్ వారికి అధికారం జరిగే పరిణామాలపై రైతులకు, ప్రజలకు క్లారిటీ ఇచ్చారు. రెండు దఫాలుగా వర్క్ అవుట్ అయిన సెంటిమెంట్‌నే కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఆపాదిస్తూ క్లియర్‌గా ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చారు. రైతులే టార్గెట్ వారి ఓటు బ్యాంకుపై కన్నేసిన కేసీఆర్ రుణమాఫీ విషయమై ఎక్కడా ప్రస్తావన తేవడం లేదు. కానీ రైతు బంధు, రైతు బీమా పథకాలను చూపి ఎన్నికలకు వెళ్తారని క్లారిటీ ఇస్తున్నారు. కాంగ్రెస్‌కు అధికారమిస్తే దళారుల భోజ్యం, దోపిడి రాజ్యం అంటూ కొత్త రాగాన్ని ఎత్తుకున్నారు. బీజేపీకి అధికారం ఇస్తే మత కల్లోలాలు జరుగుతాయని ప్రజల్లో కొత్త ఆలోచనకు తెర లేపారు.కర్ణాటక ఎన్నికల ఫలితాలతో జోష్ మీదున్న కాంగ్రెస్ పార్టీలోకి కొంత మంది కీలక నేతలు చేరేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. పొంగులేటి, జూపల్లి, తాజాగా కూచుకుళ్ల దామోదర్ రెడ్డి వంటి హస్తం పార్టీలోకి చేరేందుకు రెడీ అయ్యారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీతో ప్రమాదం పొంచి ఉందన్న కేసీఆర్ గేర్ మార్చారు. బీజేపీని గతంలో ఏకి పారేసిన కేసీఆర్ ప్రస్తుతం కాంగ్రెస్ పై ఫోకస్ పెంచారు. కాంగ్రెస్, బీజేపీలకు అధికారమిస్తే ఇక జరిగేది అదే అంటూ క్లియర్ పిక్చర్ చూయిస్తున్నారు.తద్వారా అవినీతి, మత కల్లోలాలు వంటి సున్నితమైన సెంటిమెంట్‌ను వాడుకుని ఈ దఫాలో సక్సెస్ కావాలని గులాబీ బాస్ భావిస్తున్నారు. తమ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు లేవో చెప్పాలని రెండు పార్టీల నేతలను కార్నర్ చేస్తున్నారు. తమ విధానాలు, పథకాలు కేంద్ర పభుత్వం ఆచరిస్తుంటే ఇక వారి పాలన మనకు అవసరమా అంటూ చెబుతున్నారు. తాజా సెంటిమెంట్ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఏ మేరకు ప్లస్ అవుతుంది. ప్రజలు ఎవరి పక్షాన నిలుస్తారనేది మరికొన్ని రోజుల్లో తేలనుంది. అయితే ఇదే కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ సంస్కరణలు భేష్ అని గతంలో కామెంట్ చేయడం కొసమెరుపు.

# బిసి బంధు కావాలి..

(మొదటి పేజీ తరువాయి)

బీసీల్లో కుల వృత్తులు చేసుకుని జీవించే వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కుల ఆధారిత వృత్తుల ద్వారా జీవనోపాధి పొందుతున్న యంబిసి , బిసి వర్గాలకు చెందిన సుమారు 150,000 మందికి తెలంగాణ ప్రభ ఆర్థిక సహాయం అందించడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ పథకాన్ని ఈనెల 9న మంచిర్యాల లో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదిక సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ఒక్కో నియోజకవర్గంలో 1200 నుంచి 1500 మందికి లబ్ధి చేకూర్చేలా కృషి చేస్తున్నారు. ఎలాంటి పూచీకత్తు లేకుండా పూర్తి సబ్సిడీతో లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిస్తుంది ప్రభుత్వం. రాష్ట్రంలోని ఎంబిసి, బిసి కార్పొరేషన్లకు స్వయం ఉపాధి రుణాల కోసం ప్రభుత్వం 603 కోట్లు కేటాయించింది. మెజారిటీ ఆర్టిజన్ కేటగిరీలు యంబిసి కేటగిరీ కిందకు వస్తాయి. ఈ ఏడాది అందుబాటులో ఉన్న నిధులను ఉపయోగించి 39,000 మంది ఎంబీసీలకు లబ్ధి చేకూర్చేందుకు బీసీ సంక్షేమ శాఖ ప్రణాళిక రూపొందించింది. ఐతే వృత్తి కులాలకు లక్ష ఆర్థిక సహాయం అందించడం పై పలువురు బిసి సంఘం నాయకులు ప్రజాపాలన తో మాట్లాడారు.

**117 కులాలు ఉన్న బిసిల లో 14 కులాలకే ప్రాధాన్యత ఇవ్వడం ఏమిటి..?**

బీసీల్లో కుల వృత్తులు చేసుకుని జీవించే వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై బీసీలు పెదవి విరుస్తున్నారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విధంగా "బీసీ బంధు పథకం" ప్రవేశపెట్టి ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలని , లేని పక్షంలో కనీసం 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని జాతీయ బీసీ సంక్షేమ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కుమ్మరుల సంఘం రాష్ట్ర నాయకులు కోడూరి చంద్రయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవడం కోసం కేసీఆర్ లక్ష రూపాయల తో బీసీలకు ఎర చూపించాడని ఆయనకు బిసి కులాలు పట్ల ప్రేమ లేదని విమర్శించారు. 117 కులాలు ఉన్న బిసిల లో 14 కులాలకే ప్రాధాన్యత ఇవ్వడం ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ఐక్యంగా ఉన్న వృత్తి కులాలను విభజించి పాలించే కుట్ర కాకపోతే ఏంటని అన్నారు. 2017-18 నుంచి ఇప్పటి వరకు ఏడేళ్లుగా బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయ లేదని , ఇప్పటి కైనా బీసీ బంధు పథకాన్ని అమలు చేసి ఒక్కో కుటుంబానికి కనీసం ఐదు లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

**బిసి కుల వృత్తులకు రూ. లక్ష కాదు, 5 లక్షలు ఇవ్వాలి**

బీసీ బంధు ప్రకటించి, చేతి వృత్తుల కుటుంబానికి రూ. 5లక్షలు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ గుమ్మల శ్రీనివాస్ అన్నారు. ప్రపంచీకరణ వ్యవస్థలో చేతివృత్తులు కనుమరుగై పోతున్న తరుణంలో కుల వృత్తుల వారికి చేయూతనిచ్చి ఆదుకోవలసిన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వృత్తి కులాలకు మాత్రమే రూ లక్ష సహాయం అందించడం సరికాదని అన్నారు. విదేశ విద్య స్టైఫండ్ స్కీమ్ క్రింద అర్హులందరికీ స్టైఫండ్ ఇచ్చేందుకు బడ్జెట్ లో 60 కోట్ల నుంచి 300 కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు . ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కు అదనంగా రెండు బి.సి గురుకుల పాటశాలలు మంజూరు చేయాలని దశలవారీగా గురుకుల పాఠశాలల భవనాల నిర్మాణం చేయడానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం క్రింద 400 కోట్లు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ ఆపై కోర్సులు చదివే బీసీ విద్యార్థుల ఫీజుల స్కీమును పునరుద్ధరించాలని కోరారు. ఎస్.టి, ఎస్.సి , మైనారిటీ విద్యార్థులకు మాదిరిగా బిసి, యంబిసి విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయాలని ,పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు, స్కాలర్ షిప్స్ ను పెంచుతూ జి ఓ జారీ చేయాలని కోరారు. వీటితోపాటు బీసీ స్టడీ సర్కిల్ కు 200 కోట్లు కేటాయించాలని, అర్హులందరికీ డి ఎస్ సి పోలీస్, ఎస్ ఐ గ్రూప్స్ , సివిల్స్, బ్యాంకింగ్, రైల్వే ఇతర పోటి పరిక్షలకు కోచింగ్ ఇవ్వాలని కోరారు . బి.సి అడ్వకేట్లకు ఇచ్చే స్టై ఫండ్ నెలకు రూ.1000 నుంచి 10 వేలకు పెంచాలని ,బి.సి కాలేజి హాస్టల్ విద్యార్థులకు పాకెట్ మని నెలకు 500 మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.


## వ్యూహం మార్చిన కమల నాథులు..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో పార్టీకి ఊపు తీసుకురావడంలో బండి సంజయ్ సక్సెస్ అయినా ఎన్నికలను ఎదుర్కొనేందుకు వ్యూహకర్తలు అవసరమన్న భావన పార్టీ నేతల్లో ఉంది. పైగా అందరికీ ఆమోదయోగ్యంగా ఉన్న నేత కావాలని పదే పదే చెప్తున్నారు. ఈ పరిణామాలన్నింటి క్రమంలో తీరా ఎన్నికలప్పుడు నాయకత్వంలో మార్పు చేస్తే నిలదొక్కుకునే సరికే సమయం సరిపోతుందని తొలుత భావించిన హైకమాండ్ ఈ ఏడాది జనవరిలో బండి సంజయ్ పదవీకాలం ముగిసినా అప్రకటితంగా కొనసాగిస్తూ వస్తుంది. వాస్తవానికి కర్నాటకలో పార్టీ ఓటమి తెలంగాణపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పార్టీలో చేరాలనుకున్న ఇతర పార్టీల నేతలు సైతం వెనుకంజ వేస్తున్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని చేర్చుకోవడం ద్వారా ఖమ్మంలో పాగా వేయాలని భావించిన కమలనాథులు భంగపడ్డారు. ఈపరిణామాలతో అధిష్టానం ఆలోచనలో పడింది. ఈ క్రమంలోనే రాష్ట్ర నాయకత్వ మార్పుపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఆశిస్తున్న ఈటల రాజేందర్‌కు ప్రచార కమిటీ బాధ్యతలు, జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఉన్న డీకే అరుణకు రాష్ట్ర పగ్గాలు అప్పగించి బండి సంజయ్‌ను కేంద్ర హోంశాఖలో సహాయ మంత్రిగా చేస్తారని విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే ఇటీవలనే కేంద్ర కేబినెట్‌లో మార్పులు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ మళ్ళీ మార్పులు చేస్తారా అంటే అనుమానమే. ఇదే సమయంలో ఈటల రాజేందర్ హస్తిన పర్యటనలో ఉండటంతో రాష్ట్ర అధ్యక్షుని మార్పు ఊహాగానాలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. దీంతో అసలు బీజేపీలో ఏం జరుగుతోంది..? ఈ వార్తల్లో నిజమెంతో తెలియకపోవడం.. ఏ ఒక్కరూ క్లారిటీ ఇవ్వకపోవడంతో కార్యకర్తలు, అభిమానుల్లో ఆందోళన మొదలైంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ వ్యవహారం గల్లీ నుంచి ఢిల్లీ వరకూ పెద్ద హాట్ టాపిక్‌గానే మారింది. ఇదిలావుంటే నిన్న మొన్నవరకు కాంగ్రెస్ పార్టీలోనే అనుకుంటే.. ఇప్పుడు బీజేపీలో కూడా గ్రూపు రాజకీయాలు మొదలైనట్లు కనిపిస్తోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షపదవి మార్పుకు అనుకూల వర్గం ఒక వైపు, వ్యతిరేక వర్గం మరో వైపు మీటింగ్స్ పెట్టడం కమలంపార్టీలో కాక రేపుతోంది. ఇప్పటికే ఢిల్లీతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఈటెల రాజేందర్ చక్కర్లు కొట్టడం, ఆయనకు పదవి ఖాయం అంటూ రాజకీయ వర్గాల్లోనూ జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అధ్యక్ష మార్పుని వ్యతిరేకిస్తున్న మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ఇంట్లో సమావేశం అవ్వడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ సమావేశానికి మాజీ ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , విజయశాంతి , బూర నర్సయ్యగౌడ్, వివేక్ వెంకట స్వామి, మాజీ మంత్రి మహేశ్వర్ రెడ్డి ఇతర నేతలు హాజరయ్యారు. అధ్యక్ష పదవిమార్పు అంటే బీజేపీలో అంత ఆషామాషీ కాదని, అసలు మార్చాల్సిన అవసరం ఏముందన్నది జితేందర్‌రెడ్డి బ్యాచ్ వాదన. తమ పార్టీ ఇంటర్నల్ విషయాలపై చర్చించామన్నారు జితేందర్‌రెడ్డి. సీఎం కేసీఆర్ రోజుకో లీక్ ఇప్పిస్తూ..బీజేపీ క్యాడర్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీని ఎదుర్కోలేకే కేసీఆర్ ఇలాంటి పనులు చేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపించారు. బీఆర్ఎస్ ఢీకొట్టాలంటే బీజేపీతోనే సాధ్యమన్నారు మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి. టీ-బీజేపీలో జరుగుతున్న పరిణామాలతోపాటు పార్టీ బలోపేతంపై చర్చించినట్లు బీజేపీ నేతలు తెలిపారు. ఢిల్లీ వరకూ ఈ విషయాలపై వెళ్లాల్సిన అవసరం లేదని, రాష్ట్ర నాయకత్వంలోనే చర్చించుకుని పరిష్కారం చేసుకుంటామన్నారు. అయితే.. అధ్యక్షుడి మార్పులో నిజమెంత..? గత కొన్నిరోజులుగా రాష్ట్ర రాజకీయ పరిణామాలేంటి..? ఇలా అన్ని విషయాలపై మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన బండి సంజయ్ ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. రాష్ట్ర అధ్యక్షుడి మార్పుపై పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటాను. పదవుల కోసం కాదు.. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తను నేను అంటూ బండి సంజయ్ చెప్పుకొచ్చారు. ఇక అంతే ఘాటుగా " బీజేపీ లీకుల పార్టీ కాదు.. కేంద్రంమంత్రి వర్గం విస్తరణ ఆఖరి దాకా ఎవరకీ తెలియదు. బీజేపీకి ఓటు వేయాలని తెలంగాణ సమాజం డిసైడ్ అయింది. బీఆర్ఎస్ పార్టీని ధైర్యంగా ఎదుర్కొనేది బీజేపీ మాత్రమే. ఒక్కో నియోజకవర్గంలో బీజేపీకి ముగ్గురు, నలుగురు అభ్యర్థులున్నారరు.. తెలంగాణలో బీజేపీకి అనుకూలమైన వాతావరణం తయారుచేశాం. పార్టీ నిర్మాణం మాకు ముఖ్యం. నాయకుల మీద అధారపడి బీజేపీ పనిచేయదు. సీఎం కేసీఆర్ ముఖం తెలంగాణ ప్రజలకు నచ్చటం లేదు" అని బండి సంజయ్ కీలక కామెంట్లు చేశారు. ఆయన మాటల్లో తానే ఎన్నికలయ్యేదాకా అధ్యక్షునిగా కొనసాగుతానన్న విశ్వాసం ఆయన మాటల్లో కనిపించింది.

## చేవెళ్ల లో దశాబ్ది ఉత్సవాలు

**2కె రన్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**



చేవెళ్ల జూన్ 12, (ప్రజాపాలన): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా చేవెళ్ల మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 2కె రన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని జెండా ఊపి 2కె రన్ ను ప్రారంభించారు. చేవెళ్ల పోలీస్ స్టేషన్ నుంచి షాబాద్ చౌరస్తా సర్కిల్ గుండా కొనసాగి పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. 2%ఎ% రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న పోలీస్ సిబ్బందికి మొదటి రెండు మూడు స్థానాలలో పాల్గొన్న వారికి పథకాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి రామాణ రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగి రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, ఏసీబీ ప్రభాకర్, ఆర్డిఓ వేణుమాధవ్ రావు , చేవెళ్ల సీఐ వెంకటేశ్వర్లు, షాబాద్ సీఐ గురువయ్య గౌడ్, ఎస్సైలు, హయూమ్, ప్రదీప్ కుమార్, ఐదు మండలాల ఎమ్మార్వోలు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, ప్రభుత్వ అధికారులు, పోలీస్ సిబ్బంది, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మీరే సమాధానం చెప్పండి..

(మొదటి పేజీ తరువాయి)

**గద్వాల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీసును ప్రారంభించిన సీఎం కేసీఆర్**

జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీని ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం సాయంత్రం ప్రారంభించారు. మొదట తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్ఛరణాల మధ్య శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి పార్టీ కార్యాలయాన్ని కేసీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్వాల్ జిల్లా పార్టీ ఇంచార్జి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుర్చీలో కూర్చోబెట్టారు కేసీఆర్.ఈ కార్యక్రమంలో మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అంబ్రహం, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అంజయ్య యాదవ్, శాట్స్ చైర్మన్ ఆంజనేయులు గౌడ్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.మరికాసేపట్లో గద్వాల్ జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాన్ని కేసీఆర్ ప్రారంభించనున్నారు. అనంతరం అయిజ రోడ్డులో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

## జితేందర్ రెడ్డి ఇంట్లో సమావేశం...
## అసలు కథేంటీ..?



హైదరాబాద్, జూన్ 12,: తెలంగాణలో నిన్న మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ అనుకుంటే.. ఇప్పుడు బీజేపీలో కూడా గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షపదవి మార్పుకు అనుకూల వర్గం ఒక వైపు, వ్యతిరేక వర్గం మరో వైపు మీటింగ్స్ పెట్టడం కమలం పార్టీలో కాక పుట్టిస్తోంది. ఇప్పటికే ఢిల్లీతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఈటెల రాజేందర్ చక్కర్లు కొట్టడం, ఆయనకు పదవి ఖాయం అంటూ సోషల్‌మీడియాలో వార్తలు వచ్చాయి. అటు రాజకీయ వర్గాల్లోనూ జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అధ్యక్ష మార్పు వ్యతిరేక బ్యాచ్, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ఇంట్లో సమావేశం అవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ సమావేశానికి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, విజయశాంతి, బూర నర్సయ్యగౌడ్, ఇతర నేతలు హాజరయ్యారు.అసలు అధ్యక్ష పదవిమార్పు అంటే బీజేపీలో అంత ఆషామాషీ కాదని, అసలు అవసరం ఏముందన్నది జితేందర్‌రెడ్డి బ్యాచ్ వాదన. తమ పార్టీ ఇంటర్నల్ విషయాలపై చర్చించామన్నారు జితేందర్‌రెడ్డి. సీఎం కేసీఆర్ రోజుకో లీక్ ఇస్తూ.. బీజేపీ క్యాడర్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీని ఎదుర్కోలేకే కేసీఆర్ ఇలాంటి పనులు చేస్తున్నారని ఆరోపించారు జితేందర్‌రెడ్డి. పొంగులేటి, జూపల్లి ఎంతో అనుభవం ఉన్న నేతలని, వాళ్లిద్దరూ ఆలోచించుకొని నిర్ణయం తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ ఢీకొట్టాలంటే బీజేపీతోనే సాధ్యమని జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీలో ఎలాంటి అసంతృప్తి లేదని.. పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమని నేతలు అభిప్రాయపడినట్లు చెప్పుకొచ్చారు. టీ-బీజేపీలో జరుగుతున్న పరిణామాలతోపాటు పార్టీ బలోపేతంపై చర్చించినట్లు బీజేపీ నేతలు తెలిపారు. ఢిల్లీ వరకూ ఈ విషయాలపై వెళ్లాల్సిన అవసరం లేదని, రాష్ట్ర నాయకత్వంలోనే చర్చించుకుని పరిష్కారం చేసుకుంటామన్నారు. అయితే, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని నెలలే సమయం ఉండటంతో పార్టీలో అంతర్గత పోరు నెలకొని ఉండటం.. ఇప్పుడు కాషాయ పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# మధిర మార్కెట్ యార్డ్ నందు కొనుగోలు ప్రారంభం



మధిర జూన్ 12 ప్రజా పాలన ప్రతినిధి:మధిర మార్కెట్ యార్డ్ లో మిర్చి కొనుగోలు సోమవారం ప్రారంభించారు. వేసవి సెలవుల అనంతరం తిరిగి రోజే ప్రారంభమైన మిర్చి కొనుగోలు 25000 రూపాయల అధిక మిర్చి ధర సోమవారం పలికింది.రైతులతో మధిర మార్కెట్ యార్డ్ సందడిగా ఉన్నది.మార్కెట్ యార్డ్ కార్యదర్శి జి సత్యనారాయణ మరియు ప్రత్యేక కార్యదర్శి, బి లక్ష్మణులు కొనుగోలను ప్రారంభించారు.మిర్చి రికార్డు ధర పలుకుతుండటంతో సంతోషంలో మధిర ప్రాంత రైతులు ఉన్నారు.

## ఏలూరి నాగేశ్వరరావు పొలాల్లో15 రోజుల వ్యవధిలోనే మూడు అగ్నిప్రమాద సంఘటనలు

**పొలాలకు నిప్పు పెడుతున్న అజ్ఞాత వ్యక్తులు ఎవరు..?**



మధిర జూన్ 12 ప్రజా పాలన ప్రతినిధి:ఏలూరి నాగేశ్వరరావు పొలాల్లో 15రోజుల వ్యవదిలో 3అగ్ని ప్రమాద సంఘటనలు జరిగాయి.పొలాలకు నిప్పు పెడుతున్న అజ్ఞాతవ్యక్తులు ఎవరు,బీజేపీ లో ఏలూరి ఎదుగుదలను జీర్ణించుకోలేకపోతున్న కుహనా లౌకిక వాద శక్తులు ఈ సంఘటనలకు కారణమని అంటున్నారు. సోమవారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు,5ఎకరాలు జమాయల్ తోటకు నిప్పు పెట్టారు.గతనేలా 28 నా రెండూఎకరాలు సుబాబుల్ తోట,మొన్నటికి మొన్న5 వ తేదీ నాడు మామిడి తోట, కు నిప్పు పెట్టటం జరిగింది.ఈ సంఘటనలకు కారణం, ఎవరు, రాజకీయ ప్రత్యార్థులు ఏమిజరుగుతుంది, మల్లారంలో,బీజేపీ లో నా ఎదుగుదలను చూసి వర్చుకొని వాళ్ళ పనినని ఏలూరి నాగేశ్వరరావు అన్నారు.

## సహకార సంఘం తరపున భీమా చెక్కను అందజేసిన సొసైటీ చైర్మన్



మధిర, జూన్ 12 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో ఇటీవల మరణించిన మగినం రాంబాబు కీ దెందుకూరు సహకార సంఘం ద్వారా జీవిత బీమా 50 వేల రూపాయల చెక్కును వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ , సొసైటీ సీఈవో నెలకుదిటి వెంకటేశ్వరావు మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను గోదాముకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





ఇబ్రహింపట్నం జూన్ తేది 12 ప్రజాపాలన ప్రతినిది: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంయాచారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి గోదాము నిర్మాణానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి భూమిపూజ నిర్వహించి శంఖుస్థాపన చేశారు.కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి, డీసీఓ దాత్రి దేవి, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మా రెడ్డి, వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చెంద్రయ్య, ఎంపిపి సుకన్య, జడ్పిటీసీ జంగమ్మ, పీఏసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్, కార్యదర్శి, పాశ్చ బాషా, డైరెక్టర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 23 నుండి హైటెక్స్ వేదికగా స్వాస్థ్య గ్లోబల్ ఆయుష్,వెల్ నెస్ ఎక్స్ పో కాన్...

**ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి హరీశ్ రావు...**




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):ఆరోగ్యంపై అవగాహన కల్పించి,ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులను ఒకే గొడుగు కిందకు తెచ్చే మరో అద్భుత కార్యక్రమానికి భాగ్యనగరం వేదిక కానుంది. ఈ నెల 23 నుండి 25 వరకు గ్లోబల్ ఆయుష్,వెల్ నెస్ ఎక్స్ పో కాన్-2023 సమావేశం హై టెక్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ జరగనున్నట్లు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు హాజరుకానున్నట్లు తెలిపారు స్వాస్థ్య సంస్థ ప్రతినిధులు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంస్థ ప్రెసిడెంట్ ఫణిశ్రీ కొంటె ,సెక్రెటరీ జనరల్ డాక్టర్ సత్యనారాయణ దోర్నాల, కన్వీనర్లు డా. వైదేహి,డా. సునీత గ్రేస్, డా. కల్పన, డా. సత్యదీప,డా. కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఆయుష్, వెల్ నెస్ ఎక్స్ పో కాన్ వివరాలను స్వాస్థ్య ప్రతినిధులు వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో స్వాస్థ్య సంస్థ దీన్ని చేపడుతోందని, గ్లోబల్ ఆయుష్ ను ఒకే గొడుకు కిందకు చేర్చడమే ఈ ఎక్స్ పో కాన్ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆయుర్వేదం, యోగ, నేచురోపతి, యునాని, సిద్ధ, హెూమియోకి సంబంధించిన ప్రొడక్ట్స్ ఈ ఎక్స్ పో లో అందుబాటులో ఉంటాయని,హెల్త్,వెల్ నెస్, ఫుడ్, న్యూట్రీషన్, ఫార్మా, బ్యూటీ, టూరిజం గురించి కూడా విలువైన ఎన్నో విషయాలను ఈ ఎక్స్ పో లో తెల్సుకోవచ్చున్నారు. ఆయుష్, వెల్ నెస్ ఇండస్ట్రీకి మెగా ప్లాట్ ఫామ్ ను అందించాలనే ముఖ్య ఉద్దేశంతో స్వాస్థ్య సంస్థ పని చేస్తోందని,గ్లోబల్ ఆయుష్, వెల్ నెస్ ఎక్స్ పో కాన్-2023ని ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించాలని ముందుగా నిర్ణయించామని, కానీ 15 నుంచి 17వ తేదీ వరకు హైదరాబాద్ లో జీ-20 అగ్రికల్చర్ మినిస్టర్స్ గ్లోబల్ కాన్ఫరెన్స్ ఉన్న కారణంగా.. ఎక్స్ పో కాన్ తేదీలను మార్చామన్నారు. జూన్ 23 నుంచి 25 వరకు ఈ కార్యక్రమం జరగనుందని,ఈ కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని వివరాలను స్వాస్థ్యఎక్స్ పో. కాం వెబ్ సైట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

## మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో టు కే రన్ కార్యక్రమం

**ప్రారంభించిన జడ్జ్ కార్తిక్ రెడ్డి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత**



మధిర జూన్ 12 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మధిర పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టూకే రన్ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, జడ్జి కార్తీక్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మొండి తోక లత ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి కార్తీక్ రెడ్డి,జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ దేశానికే రోల్ మేడల్ గా తెలంగాణ ని మధిర సర్కిల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ బ్రహ్మాండంగా పనిచేస్తుంది. ప్రజల కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుంది. 9 సంవత్సరాల విజయాలను ప్రజల ముందుకు తీసుకురావడానికి దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నాం.టు కే రన్ విజయవంతంకి కృషి చేసిన పోలీస్ శాఖకి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజల సమస్య పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం అదనపు కలెక్టర్ తిరుపతిరావు



ఇబ్రహీంపట్నం జూన్ తేది 12ప్రజాపాలన ప్రతినిధిప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతి రావు అధికారులను ఆదేశించారు.సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 195 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతి రావు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతి రావు మాట్లాడుతూ ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు అదనపు కలెక్టర్ తెలిపారు. పెండింగ్లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

## శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి





ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 12 ప్రజా పాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని పోల్కం పల్లి అనుబంధ గ్రామం (జాజోని బాయి) లో ఈ రోజు జరిగిన శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవంలోలి పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి గారులి ఈ సందర్భంగా ఆలయ కమిటీ యాదవ సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికి సన్మానించారు, మల్లికార్జున స్వామి చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్మి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్బయ్య గౌడ్, కమలాకర్ రెడ్డి, మరియు ఆలయ కమిటీ సభ్యులు ఐలయ్య, కొమురయ్య, లింగమయ్య, శంకరయ్య,రాములు, మల్లయ్య, జంగయ్య, గణేష్, అరుణ్, రాజు, సురేష్,వినయ్, ధనరాజు, శివ గౌడ్ మరియు గ్రామ ప్రజలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# బడులకు విద్యార్థులు





ఇబ్రహింపట్నం జూన్ తేది 12 ప్రజాపాలన ప్రతినిధి: నూతన విద్యా సంవత్సరం ప్రారంభదిన సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన విద్యార్థులకు పూలు అందించి ఉపాధ్యాయులు సాధనంగా ఆహ్వానం పలకడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరకల పరమేష్ తెలిపారు. అదేవిధంగా పాఠశాల వాతావరణాన్ని ఒక పండుగలాగా పచ్చని మామిడి తోరణాలతో అలంకరించటం జరిగింది విద్యార్థులు మొదటి రోజే చాలా ఉత్సాహంగా హాజరైనారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు బబ్లీ పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పైన ఎండోమెంట్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



మేడిపల్లి, జూన్12 (ప్రజాపాలన ప్రతినిధి):రామంతాపూర్ డివిజన్ ఎండోమెంట్ కాలనీ రోడ్ నెంబర్ 4 లో డ్రైనేజీ సమస్య తలెత్తడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు జలమండలి మేనేజర్ పల్లె రవీందర్ తో కలిసి ఎండోమెంట్ కాలనీలో పర్యటించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ నెలకొన్న సమస్యను త్వరగా క్లియర్ చేయించాలని కార్పొరేటర్ మేనేజర్ రవీందర్ కు సూచించారు.

## శుభకార్యాల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ కమల రాజు..



ఎర్రుపాలెం 11 సోమవారం(ప్రజా పాలన ప్రతినిధి): మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామానికి చెందిన బుడిగేపల్లి ప్రకాష్ కుమార్తెల ఓణీలు వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభా ఆశీస్సులు అందజేశారు.మన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులైన మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ టి ఆర్ ఎస్ ,పార్టీ మండల అధ్యక్షులు పంబిసాంబశివరావు ,కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీపాలచెట్టి తిరుపతిరావు,రేమిడిచర్ల సర్పంచి పురుషోత్తం రాజు ,మహిళా మండలి అధ్యక్షురాలు పులి శిరీష, గుర్రాల పుల్లారెడ్డి, దేవరకొండ రవి ,తదితర ప్రజాప్రతినిధులు నాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 13, జూన్ 2023

# ఆరోగ్యం కోసం ఉరుకుదాం

ఒక సమాజం అభివృద్ధిని కొలిచే కొలమానాల్లో ప్రజారోగ్యం అత్యంత ముఖ్యమైనది. వైద్యరంగంలో ఆధునిక సదుపాయాలు, చికిత్సలు అందుబాటులోకి వచ్చిన తర్వాత జీవన ప్రమాణాలు పెరిగాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ కూడా పెరిగింది. ఉదయం నడక, వ్యాయామం, ధ్యానం వంటివి దైనందిన జీవితంలో భాగమయ్యాయి. ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు ఏనాడో చెప్పారు. నేటికీ అది ఆదర్శనీయంగా ఉన్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నేడు 'తెలంగాణ రన్'ను పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నది.ఓవైపు ఈ విధంగా వైద్యరంగాన్ని పటిష్ఠపరుస్తూ, మరోవైపు, ప్రజల్లో ఆరోగ్యం పట్ల స్పృహను పెంచే కార్యక్రమాలు అమలు చేస్తున్నది. పల్లె ప్రకృతి వనాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి, అక్కడ వాకింగ్ ట్రాక్‌లను, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసింది. పట్టణ ప్రగతిలో భాగంగా అనేక పార్కులను సుందరీకరించి, వాటిల్లో నడక, వ్యాయామం కోసం సౌకర్యాలను కల్పించింది.వ్యవసాయ విప్లవం ద్వారా రాష్ట్రాన్ని ఆకుపచ్చని తెలంగాణగా మార్చిన ప్రభుత్వం.. ఆరోగ్య తెలంగాణగా కూడా మార్చేందుకు అనేక చర్యలు చేపట్టింది. ప్రజారోగ్య రంగం బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నది. దీని ఫలితంగానే పలు జాతీయ ఆరోగ్య సూచీల్లో, నివేదికల్లో తెలంగాణ అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తున్నది. ఓవైపు ఈ విధంగా వైద్యరంగాన్ని పటిష్ఠపరుస్తూ, మరోవైపు, ప్రజల్లో ఆరోగ్యం పట్ల స్పృహను పెంచే కార్యక్రమాలు అమలు చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది యువతకు, చిన్నారులకు ఉపయుక్తంగా ఉండేలా క్రీడాప్రాంగణాలను నిర్మిస్తున్నది. ఈ ప్రాంగణాల్లో క్రీడా పరికరాలను కూడా ప్రభుత్వమే సమకూర్చుతున్నది. పల్లె ప్రకృతి వనాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి, అక్కడ వాకింగ్ ట్రాక్‌లను, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసింది. పట్టణ ప్రగతిలో భాగంగా అనేక పార్కులను సుందరీకరించి, వాటిల్లో నడక, వ్యాయామం కోసం సౌకర్యాలను కల్పించింది. ఈ విధంగా ప్రజల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్న చైతన్యాన్ని పెంపొదిస్తున్నది. దీంట్లో భాగంగానే క్రీడలను ప్రోత్సహిస్తున్నది. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్‌లో వేలాదిమంది యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొనటం తెలిసిన విషయమే. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో విశేష ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను ప్రోత్సహించి, వారి కెరీర్‌కు బాటలు వేస్తున్నది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో క్రీడా మైదానం, ఆరు వేల జనాభా గల గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం కేసీఆర్‌కు క్రీడల పట్ల ఉన్న మక్కువకు తార్కాణం. విద్య, ఉద్యోగాల్లో కూడా వారికి రిజర్వేషన్లను అమలు చేస్తున్నది. ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహం కారణంగానే తెలంగాణ కీర్తిపతాక అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడుతున్నది. నేడు తెలంగాణ రన్ కార్యక్రమం పోలీసుశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నది. పోలీసులకు దేహదారుఢ్యం, ఆరోగ్యం తప్పనిసరి. దీనికోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో పోలీసులకు ఫుడ్ ప్యాకెట్లకు బదులు మిల్లెట్స్ ఆహారాన్ని అందిస్తున్నారు. ఇది సత్ఫలితాలు ఇస్తుండటంతో రాష్ట్రవ్యాప్తంగా దీనిని అమలుచేసే యోచన జరుగుతున్నది.ఇప్పటికే పోలీసు శాఖను ఆధునీకరించే చర్యలను చేపట్టిన ప్రభుత్వం పోలీసుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నది. ప్రత్యేక ఆరోగ్యశిబిరాలను నిర్వహిస్తూ, ఆరోగ్య సమస్యల బారిన పడినవారికి ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నారు. మహిళా పోలీసులకు సంబంధించి ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న పోలీసులు క్రీడల్లో కూడా తమ ప్రతిభను కనబరుస్తూ తెలంగాణ ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటుతున్నారు. గత ఏడాది జరిగిన అఖిల భారత పోలీసు స్పోర్ట్స్ మీట్, జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ పోలీసులు 54 పతకాలను సాధించారు. వ్యక్తిగత విభాగంలో 5 స్వర్ణ, 8 కాంస్య, 12 రజత పతకాలను సాధించడం రాష్ట్రానికి గర్వకారణం. అలాగే జట్లవారీగా జరిగిన క్రీడల్లో 5 కాంస్యం, 24 రజత పతకాలను కైవసం చేసుకున్నారు. పోలీసు ఉద్యోగమంటేనే కత్తిమీద సాము లాంటిది. ఒకవైపు విధుల నిర్వహణలో బిజీగా ఉంటూనే మరోవైపు ఆరోగ్యానికి, క్రీడలకు కొంతసమయాన్ని కేటాయిస్తున్నారు. నూతనంగా నిర్మిస్తున్న పోలీసుస్టేషన్ భవనాలలో ప్రభుత్వం జిమ్‌లను ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయం. విరామ సమయంలో పోలీసులు జిమ్‌లను ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. ఫలితంగా వారు ఆరోగ్యవంతులుగా ఉండి, విధులను సక్రమంగా నిర్వర్తించగలుగుతారనేది ప్రభుత్వ ఆలోచన. కొత్తగా పోలీసు ఉద్యోగాలకు తీసుకుంటున్న వారి ఆరోగ్యం పట్ల కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. పోలీసు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచే వారిలో ఆరోగ్య స్పృహను పెంపొందిస్తున్నది.పోలీసు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్వయంగా పోలీసుశాఖనే శిక్షణ నిస్తున్నది. శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవటం, రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్, షాట్‌పుట్, జావెలిన్ త్రో వంటి వాటిల్లో ఆయా జిల్లాలఎస్పీల ఆధ్వర్యంలో ఈ శిక్షణను ఇస్తున్నారు. అభ్యర్థులకు ఇది ఎంతో మేలు చేస్తున్నది. శిక్షణ కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయటం చాలామంది పేదవర్గాల అభ్యర్థులకు తలకు మించిన భారంగా మారింది. ఈ విషయాన్ని గమనించిన సీఎం కేసీఆర్.. అభ్యర్థులందరికి ఉచితంగానే పోలీసుశాఖ ద్వారానే తర్ఫీదు ఇవ్వాలని ఆదేశించారు.గత తొమ్మిదేండ్లలో 48,096 పోలీసు ఉద్యోగాల భర్తీకి మూడు నోటిఫికేషన్లు ఇవ్వగా ఇప్పటి వరకు 28,277 పోస్టులను భర్తీ చేశారు. మిగతా పోస్టుల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో ఉంది. కేంద్ర హోంశాఖ నివేదిక ప్రకారం పోలీసు నియామకాల్లో దేశంలోనే తెలంగాణ రెండవ స్థానంలో ఉంది. శాంతి భద్రతల నిర్వహణ సమర్థవంతంగా అమలు జరిగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందనేది సీఎం కేసీఆర్ ఆలోచన. ఆ దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగడం వల్లనే దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇవాళ రాష్ట్రానికి పెట్టుబడులు తరలి వస్తున్నాయి.అన్నింటా తెలంగాణను అగ్రగామిగా నిలుపాలన్నది సీఎం కేసీఆర్ లక్ష్యం. ఆయన దార్శనికత వెలుగులో రూపొందించిన, అమలు చేసిన వినూత్న పథకాల కారణంగానే సాగునీటి నుంచి ఐటీ వరకూ మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. తెలంగాణ మాడల్ నేడు యావత్ దేశానికి ఆసక్తి కలిగిస్తున్నది.వైద్య ఆరోగ్య రంగాల్లోనూ తెలంగాణ వడివడిగా ముందుకు సాగుతున్నది. ప్రజలందరు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం ఆరోగ్యంగా ఉంటుంది. రాష్ట్రాలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుంది. కాబట్టి ఆరోగ్య పరిరక్షణ పట్ల మనమందరం చైతన్యాన్ని పెంపొందించుకోవాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. తెలంగాణ రన్ సందేశం రాష్ట్రమంతటా వినిపించాలి. ఆరోగ్యమే మహాభాగ్యం.

# అడుగు జారుతున్న మోడీ అగచాట్లు !




ఇతర రాష్ట్రాలలో సర్వేలలో కూడా మోడీకి మద్దతు నలభై శాతం మించి వుండటం లేదు. అదే సమయంలో వ్యతిరేకులు, అసంతృప్తితో వున్నవారి శాతం అంతకంటే ఎక్కువగా వుంటున్నది. మహారాష్ట్ర లోనూ అదే అంచనా వచ్చింది. మరోవైపున మైనార్టీలలో అభద్రత, సామాజిక శక్తుల చలనం, ప్రతిపక్షాల ఐక్యత పెరుగుతున్నది. బిజెపి మతతత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఓట్లు చీలకుండా చూడాలనే భావన బలపడుతున్నది. బీహార్ రాజధాని పాట్నాలో జరిగే శిఖరాగ్ర సమావేశం దీనిపై స్పష్టమైన సంకేతాలివ్వవచ్చు. 450 స్థానాల్లో బిజెపికి వ్యతిరేకంగా ఒకే అభ్యర్థి నిలిచేలా చూడాలన్న నినాదం ఇందులో భాగమే, సాధ్యాసాధ్యాలు ఎలా వున్నా ఇది దేశంలో రాజకీయ వాతావరణాన్ని సూచిస్తున్నది. మే 28వ తేదీన అంగరంగవైభోగంగా ప్రధాని నరేంద్రమోడీ పార్లమెంటు నూతన భవనాన్ని ప్రారంభించారు. అయితే ఆ వెనువెంటనే బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులందరినీ పిలిపించి ఉపన్యాసం ఇచ్చిపంపారు. కాకుంటే లోక్‌సభ ఎన్నికలు రానుండగా జరిగిన ఈ సమావేశంలో ఆయన యుద్ధానికి దూసుకుపోదామని పిలుపిస్తారనుకుంటే ఆ ఉపన్యాస పాఠం మారింది. మీ రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీలతో మంచి సంబంధాలు పాటించేలా జాగ్రత్తపడాలని ఉపదేశించారు. వారు ప్రాంతీయ సమస్యల విషయంలో వారి భావాలకు బిజెపి కూడా అండగా వుంటుందనే సంకేతం వెళ్లాలన్నారు. వాస్తవానికి పార్లమెంటు భవన ప్రారంభ సభలో మోడీ స్వయంగా తానే మాజీ ప్రధాని జెడిఎస్ అధినేత దేవెగౌడను అత్యంత ఆప్యాయంగా పలకరించారు. అత్యధిక ప్రతిపక్షాలు బహిష్కరించిన ఈ కార్యక్రమానికి దేవెగౌడతో పాటు ఎ.పి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, టిడిపి ఎంపీలు కూడా హాజరైన సంగతి తెలిసిందే. ఇదంతా ఊరికే పోలేదని గమనించాలి. కర్ణాటకకు తిరిగివెళ్లిన దేవెగౌడ బిజెపి ఏమీ అంటరాని పార్టీ కాదని ప్రకటించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో దానితో పొత్తు పెట్టుకోవడం గురించి ఆలోచించవచ్చునన్నారు. ఇక ఎ.పి కి ఎంతో కాలంగా శూన్యహస్తం చూపిస్తున్న కేంద్రం హఠాత్తుగా రెవెన్యూ లోటు కింద రూ.10 వేల కోట్లు విడుదల చేసింది. ఇంతకాలం నిరాకరించిన అన్యాయాన్ని ప్రశ్నించే బదులు ఇది వైసిపి లొంగిపోయిన ఫలితమేనని టిడిపి విమర్శించింది. మోడీ, అమిత్ షాలను జగన్ పలుసార్లు కలుసుకోవడాన్ని తప్పు పట్టింది. కాని మరో రెండు రోజుల తర్వాత చంద్రబాబు నాయుడు స్వయంగా తానే వెళ్లి కలసి వచ్చారు. ఇది వచ్చే ఎన్నికల్లో పొత్తు కోసమని కథనాలు వస్తే ఇరు పక్షాలూ మౌనం పాటిస్తున్నాయి. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45 మీటర్లు కాగా 41.5కు తగ్గించి తొలిదశ పేరిట పూర్తిచేస్తామన్నట్టు కేంద్రం ప్రకటిస్తే దానిపై పరస్పరం కీచులాడుకుంటున్నాయి. ఇందుకోసం రూ.17 వేల కోట్లు మంజూరు చేస్తానని కేంద్రం తెలియజేసినట్టు రాష్ట్రం ప్రకటించింది. ప్రజలు ఘోషిస్తున్నట్టు పునరావాసానికి సంబంధించిన ప్రకటనేదీ వెలువర్చలేదు. ఇది కేంద్రానికి లొంగుబాటు అని టిడిపి అంటుంటే తమ ఘనత అని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నది. అంతేగాని నిధుల కోత, పునరావాసానికి ఎగనామం గురించి పట్టించుకోవడం లేదు. ఇదే సమయంలో తెలంగాణకు సంబంధించి లిక్కర్ కుంభకోణంలో బిఆర్‌ఎస్‌తో ఏదో రాజీకి రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టు కథనాలు వెలువడుతున్నాయి. గత వారం రోజుల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసంగాల్లో బిజెపి పై విమర్శ బదులు కాంగ్రెస్‌పై దాడి పెరిగిందని పరిశీలకులు అంటున్నారు.

**అడుగు వెనక్కు**

తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన ఈ ప్రత్యేక కోణాన్ని అలా వుంచితే దేశవ్యాపితంగా బిజెపి నూతన వ్యూహాన్ని తీసుకుందని చెప్పే ఉదాహరణలు ఇంకా వున్నాయి. మూడో సారి కూడా తన్నుకుంటూ వచ్చేస్తామని పైకి చెబుతున్నా తాము నమ్ముకున్న బ్రాండ్ మోడీ పలచబడిపోయిందనీ ఓట్లను రాబట్టే శక్తి చాలడం లేదని సంఘ పరివార్ గ్రహించిన కారణంగానే ఈ కొత్త హడావుడి అంటున్నారు. ఆరెస్సెస్ అధికార పత్రికలోనే ఈ విషయం పరోక్షంగా అంగీకరించారు. మోడీ జనాకర్షణ, హిందుత్వ భావజాలం మాత్రమే అధికారం తెచ్చి పెడతాయనుకుంటే పొరబాటని ఆ పత్రిక పేర్కొంది. ఆయన ఒక్కసారి ప్రచారానికి వస్తే ప్రజలు ఓట్లు గుమ్మరిస్తారనే భ్రమలు కర్ణాటక అంతకు ముందు హిమాచల్ ప్రదేశ్ తొలగించాయి. ఫిబ్రవరిలో ఎన్నికల తేదీలు ప్రకటించడానికి ముందునుంచే మోడీ అక్కడ కాలికి బలపం కట్టుకు తిరిగారు. 19 సభలు ఆరు రోడ్ షోలు నిర్వహించారు. ప్రతిజ్ఞలు చేయించారు. ఇది గాక జెపి నడ్డా 16 రోడ్‌షోలు, స్మృతి ఇరానీ 19, రాజ్‌నాథ్ సింగ్ 4, హిమంత బిస్వాస్ శర్మ 16 రోడ్‌షోలు చేశారు. యోగి ఆదిత్యనాథ్ తదితరులు కూడా విస్తారంగా తిరిగారు. అయితే విజయం సంగతి అటుంచి ఆ పార్టీ 31 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. మరి అమిత్ షా అదే పనిగా చెప్పుకున్న సోషల్ మీడియా నెట్‌వర్క్, సోషల్ ఇంజనీరింగ్, పన్నా ప్రముఖ్‌ల ప్రచారం ఏమైంది? అంతకుముందు మీడియా తన వంతు ప్రచారం చేసింది. ఆఖరుకు ఫలితాల తర్వాత కూడా కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి ఎంపికపై సిద్దరామయ్య, శివకుమార్ తగాదా చీలిక వరకూ వెళుతుందన్న వాతావరణం కల్పించింది. ఇవన్నీ ఎన్ని చేసినా వీటన్నిటిని బట్టి బ్రాండ్ మోడీ బలహీనమైందని తేలింది. ఆయన 46 సభల్లో పాల్గొంటే అందులో 15 మాత్రమే గెలవగలిగారు.

**పెరిగిన హడావుడి**

కళ్ల ముందు కనిపించే ఈ వాస్తవాలను రాజకీయంగా ఒప్పుకోవడం బిజెపి కి మరీ ముఖ్యంగా మోడీ కి తెలియని పని. ప్రచార పటాటోపం కొనసాగించడమే వారి మార్గంగా వుంటుంది. అందుకే ఆయన నమ్మకస్తుల ముఠా లోపాయికారిగానే చర్చ చేసి చెప్పకుండా చేయాలనుకున్నది చేస్తుంది. తొమ్మిదేళ్ల పాలన వార్షికోత్సవాలను ఆర్భాటంగా చేయాలన్న ఆలోచనకు కొత్త ట్విస్టుతో ముందుకు తెచ్చింది. దేశవ్యాపితంగా 500 నియోజక వర్గాల్లో సభలు తలపెట్టింది. ఓటర్లను ప్రభావితం చేయగల అయిదు లక్షల ప్రముఖ కుటుంబాలను కలుసుకోవలసిందిగా రాష్ట్రాల విభాగాలకు ఆదేశాలు వెళ్లాయి. నటీనటులను, సెలబ్రిటీలను కలుసుకోవడం ఇందులో భాగమే. దేశంలోని మొత్తం నియోజక వర్గాలను 144 క్లస్టర్లుగా విభజించి ప్రజలతో సంబంధాలు పెంచుకోవడానికి ఎనిమిది రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తారట. మోడీ హయాంలో హైవేలు ఇతర మౌలిక సదుపాయాలు గొప్పగా పెంచినట్టు చెప్పడానికి వికాస్ తీర్థ జరుపుతారు. గతంలో చాయ్ పే చర్చ లాగే ఇప్పుడు టిఫిన్ పే చర్చ ప్రహసనం సాగిస్తారు, దేశంలో 51 జాతీయ స్థాయి ర్యాలీలు జరుపుతారు. ఎన్నికలు జరిగే అయిదు రాష్ట్రాలలో మోడీ మరోసారి ప్రచారంపై కేంద్రీకరిస్తారు. గతంలో ముఖ్యమంత్రులను మార్చడంలో కాంగ్రెస్‌ను గుర్తుచేసిన మోడీ నాయకత్వం ఆ పని విరమించింది. మరోవైపున రాష్ట్రాలలో మరీ దూకుడుగా వున్న అధ్యక్షులను మార్చే కార్యక్రమం ప్రారంభమైంది. ఉదాహరణకు తెలంగాణలో ఉత్తరాది తరహా పద్ధతులతో ఉద్రిక్తతలకు కారణమైన బండి సంజయ్‌ని మార్చడం గురించిన చర్చ వాస్తవ రూపం దాల్చుతుందంటున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చినా ప్రయోజనం లేదని వాపోతున్న డి.కె అరుణ, ఈటల రాజేందర్ వంటి వారికి పదవులు ఇచ్చి సంతృప్తిపర్చే తతంగం తప్పదంటున్నారు. ఎ.పి లోనూ టిడిపి నుంచి వచ్చిన నేతల ఒత్తిడి మేరకే చంద్రబాబును కలుసుకున్నట్టు చెబుతున్నారు.

**సర్వేల సారం**

అదానీ వ్యవహారంతో మొదలు పెట్టి అంతర్జాతీయం గానూ మోడీ ప్రభ మసకబారింది. అంతర్జాతీయ మీడియాలో వ్యతిరేక కథనాలను ఖండించడం ఒక పెద్ద కార్యక్రమంగా మారింది. ఇతర రాష్ట్రాలలో సర్వేలలో కూడా మోడీకి మద్దతు నలభై శాతం మించి వుండటం లేదు. అదే సమయంలో వ్యతిరేకులు, అసంతృప్తితో వున్నవారి శాతం అంతకంటే ఎక్కువగా వుంటున్నది. మహారాష్ట్ర లోనూ అదే అంచనా వచ్చింది. మరోవైపున మైనార్టీలలో అభద్రత, సామాజిక శక్తుల చలనం, ప్రతిపక్షాల ఐక్యత పెరుగుతున్నది. బిజెపి మతతత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఓట్లు చీలకుండా చూడాలనే భావన బలపడుతున్నది. బీహార్ రాజధాని పాట్నాలో జరిగే శిఖరాగ్ర సమావేశం దీనిపై స్పష్టమైన సంకేతాలివ్వవచ్చు. 450 స్థానాల్లో బిజెపికి వ్యతిరేకంగా ఒకే అభ్యర్థి నిలిచేలా చూడాలన్న నినాదం ఇందులో భాగమే, సాధ్యాసాధ్యాలు ఎలా వున్నా ఇది దేశంలో రాజకీయ వాతావరణాన్ని సూచిస్తున్నది. బిజెపికి అనుకూలం గా వుండే ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ కూడా పార్లమెంటు ప్రారంభంలో స్వయంగా పాల్గొనకపోవడం యాదృచ్ఛికం కాదు. అదే సమయంలో వైసిపి, టిడిపి, జనసేన మూడు ప్రాంతీయ పార్టీలు తనకు అనుకూలంగానే వున్నాయి గనక ఏం చేయాలనే వ్యూహమథనం సాగిస్తున్నట్టు కనిపిస్తుంది. అందరినీ అందుబాటులో వుంచుకోవాలనేదే అంతిమంగా తమ రాజకీయ అవసరమనేది బిజెపి దాచుకోవడం లేదు. ఎటొచ్చి ఈ పార్టీలే తమ వైరుధ్యాలను తీర్చుకోవడానికి దానికి సాగిలబడుతుండటం రాష్ట్రానికి హాని కలిగిస్తున్నది. ఇప్పట్లో ఇది ఎలా ముగిసేది ఇంకా స్పష్టం గాకున్నా వారి వైఖరిలో మాత్రం మార్పు వచ్చే సూచనలు లేవు. తెలంగాణలోనూ రాజకీయ దృశ్యం ఎలాంటి మార్పులకు లోనవుతుందనేది జాగ్రత్తగా గమనించాల్సిన విషయం. అయితే తెలుగు రాష్ట్రాలతో సహా దక్షిణాదిన బిజెపి బలం పరిమితమే గనక ఎన్ని ఎత్తుగడలు వేసినా అధికారంలోకి రావడం గాని దేశవ్యాపితంగా బలాబలాల మార్పులో గాని పెద్ద ప్రభావం వుండదు. హిందీ రాష్ట్రాలు మరీ ముఖ్యంగా యు.పి, గుజరాత్ వంటి చోట్ల బిజెపిని నిలవరించడం కీలక కర్తవ్యమవుతుంది. బిజెపి ఆరెస్సెస్ కూటమి తమ బలహీనతను గుర్తించిందని వారి కదలికలు చెబుతున్నాయి. మరి కాంగ్రెస్, ఇతర లౌకిక ప్రాంతీయ పార్టీలు కూడా పైన చెప్పుకున్నట్టు అవగాహన పెంచుకుని అడ్డుకునే దిశలో సాగుతాయా అన్నదే భవిష్యత్తును నిర్దేశిస్తుంది. అదే సమయంలో అడుగు జారుతున్న సంఘ పరివార్ ముందుకు తెచ్చే విభజన రాజకీయాలను, విద్వేష ప్రయత్నాలను కూడా విఫలం చేయవలసి వుంటుంది.

# అతడు మహోజ్వలిత సృష్టి కర్త

అతడు మండే బొగ్గు మంటల నుంచి
పుట్టిన గని కార్మిక పుత్రుడు
అతడు దండకారణ్యాన్ని యుద్ధ క్షేత్రం గా
మార్చిన రివల్యూషనరి
అతడు సెలయేటి నీటి దారలను
పోరాట సముద్రా లకు చేర్చిన ప్రవాహి
అతడు ఆదివాసుల తుడుం మోతలకు
దిశా మార్గం చూపిన దూలదాద
అతడు అలివీన్ దుస్థలకు యుద్ధ
తంత్రాలను
నేర్పిన గేర్లా యోధుడు
అతడు నడిచిన నేల నుండి
మందు పాతర శబ్దా లను వెదజల్లిన
సాయుధుడు
అనగారిన బిడ్డల ఆకలి తిరేందుకు
కరువుదాడి సూత్రం తప్ప దన్న
ఎన్నెల కోన
అతడు సిక్కోలు ను నక్సల్బరి లను
మరిపించే
ఇంద్రవెల్లి ని రగిలించిన రగల్ జెండా
అరణ్యం లోని పక్షుల రెక్కలకు
చెట్ల కొమ్మ లకు ట్రిగ్గర్ లను అందించిన
బిగి పిడికిలి
అతడు సామాన్య మానవుని
లా మెదిలే మహోజ్వల ప్రళయ ఘోషల
సృష్టికర్త
జనతనా సర్కార్ తో సామ్యవాద స్థాప నకు
అట్టడుగు నుంచి నాంది పలికిన
అగ్రగన్యుడు
అతడు అటవీ తెగలను
శోధించిన అన్వేషకుడు
గిరి బాషలను నేర్చిన పరిశోధకుడు
అతడు నరలోకపు యములకు చిక్కని
మృత్యుంజయ వీరుడు
కాలం నుంచి జనించిన కష్యపుడు
అతడు వేయి సూర్యుల్లను సృష్టించిన
విశ్వంబరుడు
లక్ష మెధల్లను కదిలించిన పొలిటికల్
జీనియస్
బెల్లంపల్లి నుండి బెంగాల్ దాకా
బొగ్గు బాయి నుండిబస్తర్ దాక
ఎర్ర కారిడార్ నిర్మించిన నిబద్ధత నెరిగిన
కమ్యూనిస్ట్
అతడు పిడితుల పక్షాన పిడికిలెత్తిన ప్రజా
విముక్తి గేర్లా సైనిక చిరునామా
అతడు నిశ్శబ్దం గా కనిపిస్తూనే
అగ్నిపర్వత విస్పోటనాన్ని వెదజల్లే టెక్టో
నిక్
అతడు మంజుందార్ ను మావో జెడాంగు
ను మించిన విప్లవ మహోపధ్యాయుడు
మధ్య భారత మానవుల్లో తిరుగు బాటు
బాటలు వేసిన మార్గదర్శి అతడు,
కటకం భారత విప్లవోద్యమకెరటం.
(విప్లవోద్యమ నిర్మాత కటకం సుదర్శన్
(ఆనంద్ )కునివాళి)

**ఏబూసి, సెల్ :9849157969.**

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన ఆర్కే ఫౌండేషన్



మధిర జూన్ 12 ప్రజా పాలన ప్రతినిధి:మధిర నుండి ఇల్లందులపాడు వెళ్లే రహదారి మధ్యలో కల్వర్టు సమీపంలో రోడ్డుమీద గుర్తు తెలియని వ్యక్తి ఎండ దెబ్బకు స్పృహ కోల్పోయి పడిపోగా.. స్థానికుల సమాచారంతో ఆర్కే ఫౌండేషన్ డాక్టర్ దోర్నాల జ్యోతి రామకృష్ణ మరియు నిహాల్ ల్యాబ్ అధినేత శ్రీనివాస్ చూసి జాలిపడి సపరియలు చేసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించడం జరిగింది. రోడ్డుమీద ఎంతోమంది చూస్తున్న కనీసం సహాయం చేసే నాధుడు లేక చాలాసేపటినుండి అలాగే ఉండగా ఆర్కే ఫౌండేషన్ వారు శ్రీనివాస్ గారు వెళ్లి అతనికి సపర్యలు చేయటంతో పలువురు వారి సేవలను కొనియాడారు.

## బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



మేడిపల్లి, జూన్ 12 (ప్రజ్ఞాపాలన ప్రతినిధి) :ఉప్పల్ డివిజన్ ఓల్డ్ భారత్ నగర్లో నివాసముంటున్న మహమ్మద్ ఇర్ఫాన్ గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు.విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మహమ్మద్ ఇర్ఫాన్ కు రూ 10 వేలు ఆర్థిక సహాయం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా,సామాజిక కార్యక్రమాలు బండారి లక్ష్మారెడ్డి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్ అడ్వకేట్, అన్య బాలకృష్ణ , బాషపల్లి నిరంజన్ చారి, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు అదిల్ పాషా, గజ్జెల సత్యరాజ్ గౌడ్, అల్వాల నాగరాజు, మస్తాన్ భాయ్, రావుల నవీన్ గౌడ్, నవీన్ చారి, మధు, మరియు బి ఎల్ ఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## దెందుకూరు గ్రామాన్ని సందర్శించిన ఆర్డీవో రవీంద్రనాథ్



మధిర జూన్ 12 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో రైల్వేట్రాక్కు రెండు వైపులా ఉన్న పొలాలకు. రహదారి సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు గురవుతున్నారు. అట్టి సమస్యను జిల్లా కలెక్టర్ గౌతమ్ దృష్టికి తీసుకువెళ్లగా. స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణ నిమిత్తం రెవెన్యూ డివిజనల్ అధికారిని మరియు మండల రెవిన్యూ అధికారి ని సర్వేయర్ ని వెళ్లి సమస్యను పరిష్కరించమని తెలుపుగా సోమవారం వారు దెందుకూరు గ్రామం వచ్చి రైతులు పడుతున్న ఇబ్బందులు గమనించి వెళ్లారు రెవిన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ త్వరలోనే మీ సమస్యను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులందరూ పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ ను కలిసిన విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు



బోనకల్ ,జూన్ 12 ప్రజా పాలన ప్రతినిధి: మండలానికి నూతన తహసిల్దార్ గా విచ్చేసిన చివుగుల రమణిని సోమవారం విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు రావుట్ల సత్యనారాయణ చారి,పంతగి శ్రీనివాస చారి,రావుట్ల వెంకటా చారి, ఆధ్వర్యంలో ఆ సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. వృత్తి పరంగా మంచి సేవలను అందించాలని, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వజ్రాల రాధాకృష్ణ చారి రావుట్ల లక్షణాచారి రావుట్ల శివకృష్ణ చారి రావుట్ల హరి సాతల్లి నాగేశ్వరరావు చారి సాతల్లి పిచ్చయ్య చారి పాలకూరి నరసింహ చారి మేడిద శ్రీనివాసచారి మేడిద మన్మధ చారి సూరోజు పుల్లాచారి సూరోజు శేషాచారి చిన్నమనేని నాగార్జున చారి, ఏగిళ్ళ వెంకటేశ్వర్ల చారి మేడేపల్లి బ్రహ్మం చారి వజ్రాల సత్యనారాయణ చారి (చొప్పకట్లపాలెం) తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఈ అకాడమిక్ ఇయర్‌లో ప్రారంభించాలి

**2013 కాంగ్రెస్ హయాంలో నిధులు కేటాయింపు**

**2016లో శంకుస్థాపన, పనులు ప్రారంభం**

**నేటికీ ప్రారంభానికి నోచుకోని దుస్థితి**

**టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల పనులు వేగవంతం**

**పేద విద్యార్థులు చదువుకునే కళాశాలపై ఇంత నిర్లక్ష్యమా?**

**డిగ్రీ కళాశాలను ఈ అకాడమిక్ ఇయర్ లో ప్రారంభించాలి**

**రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..**

**కాంగ్రెస్ హయాంలోనే మేమే ప్రారంభిస్తాం**

**చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం**

**టీపీసీసీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం**



చేవెళ్ల జూన్ 12(ప్రజాపాలన): ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెండింగ్ పనులను పూర్తిచేసి ఈ అకాడమిక్ ఇయర్ లోనే ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం డిమాండ్ చేశారు. చేవెళ్లలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని ఈ ఏడాది నుంచి ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సున్నపు వసంతం ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఎవరికి టికెట్ వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని,గెలిపించుకోవాలన్నారు. గతంలో చేవెళ్ల ప్రాంతం నుంచి ఇద్దరు జిల్లా మంత్రులుగా పనిచేసినప్పటికి ఆర్టీసీ బస్టాండ్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.దశాబ్ది ఉత్సవాలకు రూ.105 కోట్లు విడుదల చేసి ప్రజాధనాన్ని ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తున్నారని అన్నారు.ఎనిమిదేళ్లు పూర్తి చేసుకున్న తెలంగాణ 9వ ఉత్సవాలు చేయకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న దశాబ్ది ఉత్సవాలను శుద్ధి చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దశాబ్ది ఉత్సవాలు జరుపుకుందామని తెలిపారు.తెలంగాణలో రేవంత్ రెడ్డి సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు.చేవెళ్ల ప్రాంతంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే ఉన్నాయని,బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో పర్యటించాలని, గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.

**అసమర్థత పాలన సాగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం..:సున్నపు వసంతం**

తెలంగాణలో అసమర్థత పాలన కొనసాగుతుందని సున్నపు వసంతం మండిపడ్డారు.చేవెళ్ల కాంగ్రెస్ కు సెంటిమెంట్ అని,రానున్న ఎన్నికల్లో చేవెళ్ల లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసి ఇన్నేళ్లు గడుస్తున్న పూర్తి చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. పెండింగ్లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వెంటనే పూర్తి చేయించి నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో విద్యార్థులకు విద్యనిందించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు మరెన్నో కార్యాలయాలు ప్రారంభిస్తున్నప్పటికీ చేవెళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎందుకు ప్రారంభించడం లేదని మండిపడ్డారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. ప్రభుత్వం తెలంగాణలో ఏం అభివృద్ధి చేశారని దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేను గెలిపించుకోవాలనే తపనతో 111 జీవో మరోసారి తెరమీదకి తీసుకొచ్చారని తెలిపారు. ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే మాట్లాడకుండా దశాబ్ది ఉత్సవాలతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.చేవెళ్లలో అంబేద్కర్ భవనం,టీటీడీ కళ్యాణ మండపం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏమైందని,బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటనలకే తప్ప అభివృద్ధి మాత్రం జరగడం లేదని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులు పూర్తిచేసి ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి,డీసీసీ ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి లు రాజు గౌడ్,యాలాల మహేశ్వర్ రెడ్డి,పెంటయ్య గౌడ్, పడాల రాములు,పీసీసీ కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి,గోనె ప్రతాపరెడ్డి,నక్క బుచ్చిరెడ్డి మాజీ సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా,చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి,షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్,పోతుగల్ మాజీ సర్పంచ్ రవి యాదవ్,మండల ఉపాధ్యక్షులు పాండు యాదవ్,చేవెళ్ల సొసైటీ డైరెక్టర్ పైండ్ల ముద్దుసూదన్ రెడ్డి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్ గౌడ్,మండల కార్యదర్శి గుండాల రాములు, జిల్లా నాయకులు దేశమొల్ల ఆంజనేయులు,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు పెంటారెడ్డి,మధుసూదన్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి దావల్ గారి కరుణాకర్ రెడ్డి,జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ హనీఫ్,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బి శ్రీనివాస్,మాల దేవేందర్,మాజీ సర్పంచ్ ప్రభాకర్,టంగాటూర్ పాండురంగారెడ్డి,మాణిక్య రెడ్డి , యాదగిరి,నాయకులు గోపాల్ రెడ్డి,మల్లేష్ యాదవ్,కావలి వెంకటేష్ బాబు, మైనార్టీ నాయకులు వాజిద్,మాణిక్యం, సోషల్ మీడియా అధ్యక్షులు బురాన్ సురేష్,సురేందర్, నరేందర్, మణిక్యారెడ్డి తదితరులు ఉన్నారు.

## జోరుగా హుషారుగా
# పీర్జాదిగూడలో తెలంగాణ రన్

**2 కే రన్‌లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్**

**వేల సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు**





మేడిపల్లి, జూన్ 12 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడలో జరిగిన తెలంగాణ రన్ (2కే రన్) జోరుగా హుషారుగా సాగింది. ఏవీ ఇన్ఫోక్రైడ్ గ్రౌండ్ లో హోరెత్తించే డీజే పాటలకు మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, కలెక్టర్ అమోయ్ కుమార్, కమిషనర్ చౌహాన్, మేయర్ జక్క వెంకట్ రెడ్డి తదితరులు జోష్‌గా జుంబా డ్యాన్సులు చేశారు. యువతీ, యువకుల కేరింతలు, చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా ఆద్యంతం వేడుకలా సాగిన ఈ రన్‌లో వేల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. తెలంగాణ సాధించి తొమ్మిది సంవత్సరాలు పూర్తయి పదవ సంవత్సరంలోకి వెళ్లిన సందర్భంగా ఈ 2కే రన్ నిర్వహిస్తున్నట్లు మంత్రి మల్లారెడ్డి తెలిపారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల్లోనే తెలంగాణ అన్ని రంగాల్లోను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. అయితే ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తెలంగాణను ఆరోగ్య తెలంగాణగా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అద్వితీయమైన కార్యక్రమాలను చేపట్టారన్నారు. అంతకు ముందు ఏవీ ఇన్ఫోగ్రౌండ్‌లో మంత్రి మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, గ్రీన్ ఇండియా చాలెంజ్ కో ఫౌండర్ రాఘవతో కలిసి గ్రీన్ ఇండియా చాలంజ్‌లో భాగంగా మొక్కను నాటిన ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్. మూలుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్ హఠార్మణంపై రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ తెలంగాణ రన్‌ను కుసుమ జగదీశ్ కి అంకితం ఇస్తున్నట్లు ఎంపీ సంతోష్ కుమార్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్యా, డీసీపీ జానకీ, ఏసీపీ నరేష్ రెడ్డి, జవహార్ నగర్ మేయర్ కావ్య, బోడుప్పల్ మేయర్ బుచ్చిరెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ ప్రణీత, పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, ఘట్‌కేసర్ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్, మున్సిపల్ కమీషనర్ వంశీ కృష్ణ, స్థానిక కార్పొరేటర్లు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఇతర ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతి, యువకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కార్పొరేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి: ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్



మంచిర్యాల టౌన్, జూన్ 12, ప్రజాపాలన : కార్పొరేటు పాఠశాలల పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లా వెలిసి స్థానిక విద్యార్థి తల్లిదండ్రులను ఐఐటీ నీట్ లాంటి మోసపూరిత ప్రకటనలు ర్యాంకులతో మోసం చేస్తున్నారని ఆయా కార్పొరేట్ పాఠశాలలు ఈ విద్యా సంవత్సరం కూడా అక్రమ దారుల్లో నే పాఠశాలలు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు అటుపక్క కన్నెత్తి కూడా చూడడం లేదని గత సంవత్సరం గ్రీన్ వుడ్ పాఠశాల ఏకంగా సి బి ఎస్ సి సిలబస్ పేరుతో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేశారని నారాయణ పాఠశాల యాజమాన్యం అడ్మిషన్ సమయంలో విద్యార్థుల తల్లితండ్రులకు చెప్పిన ఫీజులు కాకుండా అధిక ఫీజులు వసూలు చేసి ఇబ్బందులకు గురి చేసిందని బెల్లంపల్లి లోని శ్రీ చైతన్య పాఠశాలకు గుర్తింపు లేకుండా శ్రీరామ హైస్కూల్ పాఠశాల పేరు చెప్పి శ్రీ చైతన్య ఫీజులు వసూలు చేశారని ఇప్పటికైనా ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఇలాంటి కార్పొరేట్ పాఠశాల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించినటువంటి పుస్తకాలు దుస్తులు స్టేషనరీ సామాగ్రి తమ పాఠశాలలో మాత్రమే కొనాలని తల్లిదండ్రులను మానసికంగా ఒత్తిడికి గురిచేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని పాఠశాలలు ఉన్నది చదువుల కోసమా..?లేక వస్త్ర స్టేషనరీ వ్యాపారాల కోసమా అని విద్యార్థి సంఘాలుగా ప్రశ్నిస్తున్నమన్నారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీవీయువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు రేగుంట క్రాంతి కుమార్ వి జె ఎస్ జిల్లా అధ్యక్షుడుబచ్చలి ప్రవీణ్ కుమార్ ఎన్ ఎస్ సి జిల్లా అధ్యక్షుడు పురేళ్ళ నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు: డిఐఈఓ శ్రీధర్ సుమన్



ఆసిఫాబాద్ జిల్లా జూన్12 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్టు జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్ తెలిపారు. సోమవారం ఉదయం ప్రథమ, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించబడ్డాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ 555, ఒకేషనల్ 37 మొత్తం 592 మంది విద్యార్థులకు, జనరల్ 524, ఒకేషనల్ 31 మంది హాజరయ్యారని అన్నారు. 37 మంది గైరాజరయ్యారు. అన్ని కేంద్రాలలో వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది, సకాలంలో విధులకు హాజరయ్యారన్నారు. పరీక్షల సందర్భంగా జిల్లా స్థాయిలో డిఐఈఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేశారని, హాల్ టికెట్ తదితర సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 08733 - 293713 కి కాల్ చేసి తెలుసుకోవాలన్నారు.

## విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న అధికారులు

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్**




ఆసిఫాబాద్ జిల్లా జూన్ 12 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల ఆర్ఆర్ది కాలనీ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ (కేజీబీవీ)లో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు కాంట్రాక్టు ఉద్యోగులను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందేనని, మళ్లీ వారికే పోస్టిస్ ఇచ్చి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ సోమవారం విలేకరుల సమావేశంలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విద్యా లయంలోని 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎన్. ఐశ్వర్య 2022 సెప్టెంబరు 7న తీవ్రజర్వంతో బాధపడుతూ మృతిచెందగా ఈ ఘటనకు బాధ్యులను చేస్తూ ఎస్ఓ, సీఆర్టీ, ఏఎన్ఎంలపై బాధిత విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థి యువజన సంఘులు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఆ ముగ్గుర్ని విధుల నుంచి అదేరోజు తొలగించారని, వారికి జిల్లా పరిధి ఇతర మండలాల్లోని కస్తూర్బాలో కాంట్రాక్టు పద్ధతిలో మళ్లీ పోస్టింగ్ ఇస్తూ ఈ నెల 8న విద్యాశాఖ కార్యదర్శి శ్రీదేవసేన ఉత్తర్వులు జారీ చేశారని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడమేనని అన్నారు. జిల్లా విద్యాశఖాధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్య వ్యవస్థని బ్రష్టు పట్టిస్తున్నారనీ అనుమానాలు వెల్లువెత్తుతున్నాయని, టర్మినెంట్ అయిన వారికి మళ్లీ పోస్టింగ్ ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. పి.స్వప్న ఎస్ఓగా తిర్యాణి మండలంలోని మానిక్యాపూర్(కేజీబీవీ), జి.శ్రీలత సీఆర్టీగా చింతలమానేపల్లి, సీహెచ్. భారతి ఏఎన్ ఎంగా సిర్పూర్(టి) కేజీబీవీలో ఖాళీ పోస్టుల్లో భర్తీకి విద్యాశాఖ ఆదేశలు ఇచ్చినట్లు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి, ఒకవేళ అదే నిజమైతే విద్యార్థులను కలుపుకొని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాము, టర్మినెంట్ అయిన వారికి కాంట్రాక్ట్ పద్ధతిలో ఉత్తర్వులు జారీచేసిన దానిని విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని,ఈ పోస్టుల భర్తీ కోసం ప్రోత్సహించిన విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టిఏజిఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్, పాల్గొన్నారు.

## ఉత్తమ కవులకు ఆత్మీయ సత్కారం



ఆసిఫాబాద్ జిల్లా జూన్12 (ప్రజాపాలన, ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాహిత్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన అసిఫాబాద్ కవుల సంఘం సభ్యులను సోమవారం పద్మశాలీ సంఘం అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన మాడుగుల నారాయణమూర్తి, జిల్లా స్థాయిలో దేవరాజు దేవత. ధర్మపురి వెంకటేశ్వర్లు, గుర్రాల వెంకటేశ్వర్, నల్లగొండ రమేష్. కిల్లి వెంకట్రావ్, ఇందరావు మధుకర్ శర్మలను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సాహితీ రంగంలో జిల్లా ఎంతో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెన్నూరి ఆశోక్, పట్టణ అధ్యక్షుడు బండి శ్రీనివాస్, నాయకులు వనమాల ధర్మయ్య, జంజిరాల శ్రీనివాస్, తెలి మోహన్, బొడ్డున చందు,రవిందర్, దాసరి రాజు, అన్నం అంజన్న కోట వెంకన్న, రవీందర్, కవులు రాధకృష్ణచారి, కృష్ణమాచారి, నారాయణ, ఢిల్లీ విజయకుమార్ తదితరులున్నారు.

## ఎమ్మార్వోను నిలదీసిన కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, జూన్ 12 (ప్రజాపాలన ప్రతినిధి):బీసీ కుల వృత్తుల వాళ్లకు లక్ష రూపాయలు ఆర్థికసాయం అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం బీసీలో అందరికీ ఇది వర్తింప చేస్తుందా అని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి ఉప్పల్ ఎమ్మార్వోను నిలదీశారు. ఉప్పల్ మండల్ రెవెన్యూ ఆఫీస్ వద్ద కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం పడి కాపలా కాస్తున్న మహిళలను కలిసిన రాగిడి లక్ష్మారెడ్డి. బీసీ కుల వృత్తుల వాళ్లకు లక్ష రూపాయలు ఆర్థికసాయం పథకం కొరకు మహిళలు తమ పడుతున్న ఇబ్బందులను రాగిడి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయమై రాగిడి లక్ష్మారెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిసారి ఎన్నికలు ఉన్న తరుణంలో కొత్త కొత్త పథకాలు తీసుకొస్తూ ప్రజలను మభ్యపెడుతూ, పథకాలను అమలు చేయుటలో విఫలమవడం అదేవిధంగా పథకాలకు పలు రకాల కండిషన్లు పెట్టడం అయోమయానికి గురి చేయడం అలవాటైపోయిందని ఎద్దేవా చేశారు. ఈ పథకం దరఖాస్తుల కోసం మీ సేవకు వెళితే కొన్ని క్యాస్ట్ లకే అని సమాధానం. రెండు రోజులుగా అప్లికేషన్ సర్వర్ డౌన్ ఇచ్చిన రెండు వారాల గడువులో రెండు రోజులు వృధా. ఈ స్కీం లలో ఎన్నో కండిషన్లు పెట్టిన ప్రభుత్వం ఆదాయం సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ సర్టిఫికేట్ ఇతర స్కీముల ద్వారా 50వేల రూపాయలు లబ్ధి పొందిన వాళ్లు అనర్హులుగా ప్రకటించడం.ఇతర కండిషన్లు పెట్టి ప్రజలను అయోమయానికి గురిచేసి వారికి ఆ పథకాలు అందకుండా పరోక్షంగా ఆడుతున్న నాటకం అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. వచ్చిన మహిళలకు ఒకటి రెండు రోజుల్లో వారికి కుల దృవీకరణ పత్రం, మరియు ఆదయ ధృవ కిరణ పత్రం వెంటనే అందజేయాలని ఎమ్మార్వో ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ శెట్టి, పలకల నరసింహారెడ్డి, టిపిసిసి మైనారిటీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మైనార్టీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ ఆశు, రాఘవ, వినయ్ ఆమీర్ తదితరులు పాల్గొన్నారు.


## శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్ట కళ్యాణం






ఇబ్రహింపట్నం జూన్ తేది 12 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి నందా రెడ్డి గార్ల సౌజన్యంతో సుమారు 35 లక్షల రూపాయలతో భూమితో పాటు శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయం నిర్మించడం జరిగింది 9వ తేదీ నుండి 15 తారీకు వరకు మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు 12వ తారీకు ఈ రోజున సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి దంపతులు పుస్తె మెట్టెలు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు స్వామివార్ల కళ్యాణం యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్ద గొల్ల నర్సింహ యాదవ్ మరియు చిన్నగొల్ల మారమని లక్ష్మయ్య యాదవ్ మరియు యాదవ సంఘం ప్రతినిధులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి క్యామ మల్లేష్ డిసిసిబి వైస్ చైర్మన్ కొత్త కూర్మ సత్తయ్య గారు వందేటి లక్ష్మారెడ్డి ఎంపీపీ కృపేష్ మాజీ జెడ్పిటిసి పొట్టి ఐలయ్య సుమారు 4000 మంది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించి జరిగింది ఈ కళ్యాణంలో పాల్గొన్న మరియు కార్యక్రమాన్ని ముందుండి నడిపిన యాదవ సంఘానికి గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలందరికీ మహిళా తల్లులకు ధన్యవాదాలు

## 2వ ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూన్ 12, ప్రజాపాలన : 2వ ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయం (కలెక్టరేట్) లోని కలెక్టర్ చాంబర్లో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలాదేవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం-2023 ను జిల్లాలో సక్రమంగా నిర్వహించాలని, 2023 అక్టోబర్ 1 నాటికి 18 సం॥లు వయస్సు నిండిన పౌరులను ఓటర్లుగా నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 25 నుండి జూన్ 23వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి పరిశీలన జరుగుతుందని, జూన్ 24 నుండి జూలై 24వ తేదీ వరకు పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, ఓటర్ల జాబితాలో తప్పుడు వివరాల తొలగింపు, పోలింగ్ కేంద్రాల పరిధి నిర్ధారణ, జూలై 25 నుండి 31వ తేదీ వరకు ఫార్మాట్ 1 నుండి 8 వరకు ముసాయిదా జాబితా రూపకల్పన, ఆగస్టు 2వ తేదీన ముసాయిదా జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 2 నుండి 31వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని, ఇందు కొరకు రెండు శనివారాలు, రెండు ఆదివారాలు ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, సెప్టెంబర్ 22వ తేదీన ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, అక్టోబర్ 4వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ నెల 21 నుండి ఈ.సి.ఎల్. ఇంజనీర్ల ద్వారా ప్రథమ స్థాయి పరిశీలన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శారీరక ధృఢత్వం ఉంటే ఆత్మవిశ్వాసంతో ఏదైనా సాధించవచ్చు: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూన్ 12, ప్రజాపాలన :శారీరక ధృఢత్వం ఉంటే ఆత్మవిశ్వాసంతో ఏదైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం తెలంగాణ రన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, ఎ.సి.పి. తిరుపతిరెడ్డి, జిల్లా క్రీడా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్రెడ్డితో కలిసి జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు 2కె రన్ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శారీరక ధృఢత్వం ఉంటే ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. యువత ప్రతి రోజు పరుగు, వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, ఆరోగ్యవంతమైన తెలంగాణ కొరకు ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఓపెన్జిమ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత 9 సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలను ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రభుత్వం ఈ నెల 2 నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు వేడుకలు నిర్వహించ తలపెట్టిందని, ఈ ఉత్సవాలలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం వైద్య కళాశాలలు, సమీకృత కలెక్టరేట్లు, వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులు, ఆసరా పెన్షన్లు, కె.సి.ఆర్. కిట్, సమీకృత కూరగాయల మార్కెట్ తదితర ఎన్నో సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## ఆళ్లపాడు ముస్తఫా మసీదు కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



బోనకల్, జూన్ 12 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలో ఆళ్లపాడు గ్రామ పంచాయతీకి సంబంధించిన ముస్తఫా మసీద్ కమిటీ పెద్దల సమక్షంలో కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినది. అధ్యక్షుడిగా ఎస్కేసలీం, ఉపాధ్యక్షుడిగా యస్ కె,కుల్షాన్ భాష, సహాయ కార్యదర్శిగా యస్ కె,జాన్ పీరా,కోశాధికారిగా యస్ కె,మధార్, కార్యవర్గ సభ్యులుగా 1.యస్ కె, నాగులుమీరా, 2. యస్ కె,సర్దార్ 3.యస్ కె,జాన్ బాష,4. యస్ కె బాష ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు ఆరిఫ్ మధిర సాదిక్, ఖాజా, రహీమ్, ఫకృద్దీన్, నాగుల్ మీరా, చాంద్ పాషా, నబి,తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## తెలంగాణ రన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి పోలీసులు అధికారులు



మేడిపల్లి, జూన్ 12 (ప్రజాపాలన ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉప్పల్ రింగ్ రోడ్ నుండి ఉప్పల్ బగాయత్ వరకు రాచకొండ కమిషనరేట్ పోలీస్ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రన్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డీసీ అరుణకుమారి, ఉప్పల్ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి, కుషాయిగూడ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, నాచారం ఇన్స్పెక్టర్ ఉప్పల్ ఎమ్మార్వో గౌతం కుమార్, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, ఈఈ నాగేందర్, ఎస్.డబ్ల్యూ. డిఈ చందన, ఉప్పల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమాదేవి, బిఆర్ఎస్ నాయకులు జనం పల్లి వెంకటేశ్వర్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, వేముల సంతోష్ రెడ్డి, చింతల నర్సింహారెడ్డి,మేకల ముత్యం రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, డాక్టర్ బి.వి చారి, ఎం.డి. ముస్తాక్, గొరిగే ఐలేష్, పిట్టల నరేష్ ముదిరాజ్, చిలుకూరి శ్రీకాంత్, రాణి రెడ్డి, హేమలత, జినాథ్ బేగం, పెద్ద సంఖ్యలో నాయకులు యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల నూతన తహశీల్దార్గా రమణి బాధ్యతలు



బోనకల్, జూన్ 12 ప్రజా పాలన ప్రతినిధి :మండల నూతన తహశీల్దార్గా చివుగుల రమణి సోమవారం బాధ్యతలను చేపట్టారు. తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా జిల్లా కలెక్టరేట్లో తహసీల్దార్ గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రమణి మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కషి చేసి ప్రజల సమస్యలు అవసరాల కనుగుణంగా పనిచేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివద్ధిలో నడిపిస్తానన్నారు. రెవెన్యూ సిబ్బందినీ కూడా తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పని చేపిస్తానన్నారు.

## స్కిల్ అవేర్నెస్ పాల్గొన్న డైరెక్టర్ వై రాధాకృష్ణ..



తల్లాడ(ఖమ్మం), జూన్ 12 (ప్రజా పాలన న్యూస్): జీ.20 జన భాగీదారి ప్రజల భాగస్వామ్యం ఒకటే భూమి, ఒకటే కుటుంబం ఒకటే భవిష్యత్ అనే కార్యక్రమంలో సోమవారం సాయి ప్రభాత్ నగర్, వేదులాపురం గ్రామాలలో జనశిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో స్కిల్ అవెర్నెస్ కార్యక్రమములు నిర్వహించడం జరిగింది. ప్రజలను భాగస్వాములను చేసి మనమందరం ఒకటే అని తెలిపారు. సమాజంఅభివృద్ధికై పాటుపడాలి అన్నారు. ఉచిత స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న లబ్ధిదారుల సద్వినియోగం చేసుకొని యువతీ, యువకులు,పురుషులు,మహిళలందరు స్వయం శక్తి తో ఎదగాలని తెలియజేశారు. కార్యక్రమంలో ,రిసోర్స్ పర్సన్స్ ,శాంతి,రజియా జాస్మిన్,పర్వీన్,అనిత, రత్నకుమారి, సౌందర్య,కవిత నాగేశ్వరావు, జె యస్ యస్ స్టాఫ్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రామస్వామి కుటుంబానికి పది లక్షల చెక్కు అందజేత



రాజుపాలెం:ప్రజాపాలన ప్రతినిధి: కష్టపడి పని చేసిన క్రియాశీలక నాయకులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ , ముఖ్యమంత్రి జగన్మో హన రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటాయని రాష్ట్ర జవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి గుంటూరు వైద్యశాల చికిత్స పొందుతూ మృతి చెందిన రాజుపాలెం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ, వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ బత్తుల రామస్వామి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 10 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు మంత్రి అంబటి నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయ రాజనారాయణ లు ఉన్నారు. ఎంపీ లావు మాట్లాడుతూ కుటుంబ యుజమానిని కోల్పోతే ఆ లోటు తీర్చలేనిదన్నారు . అలాంటి కుటుంబాలుగా ఆర్థికంగా ఆసరాగా ముఖ్యమంత్రి సహాయనిధి దోహదపడుతుందన్నారు. ముందుగా రామస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారిని ఓదార్చారు. వారితోపాటు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు స్థానికులు ఉన్నారు.

## వైయస్ పాలెంలో విద్యా దీవెన కిట్ల పంపిణీ



నరసాపురం, జూన్ 12 (ప్రజాపాలన ప్రతినిధి) : జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో భాగంగా సోమవారం నరసాపురం మండలం యర్రంశెట్టివారి పాలెం జిల్లా పరిషత్ హై స్కూలులో విద్యార్థులకు విద్యా దీవెన కిట్లను గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిటిసి సభ్యుడు బొక్కా రాధాకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన నాడు- నేడు, విద్యా దీవెన కార్యక్రమాలు భవిష్యత్తులో విద్యార్థుల భవిష్యత్తు మార్చే విధంగా ఉన్నాయని వీటితో విద్యార్థులు విద్యాపరంగా ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకట నరసింహారావు (బాబులు), పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పులపర్తి నాగేశ్వరరావు, వైస్ సర్పంచ్ తెలగంశెట్టి శ్రీదేవి వాసు, పిట్టా రామారావు, పాఠశాల హెడ్ మాస్టర్ కోలపర్తి శ్రీనివాస్, హై స్కూలు స్థల దాత యర్రంశెట్టి బాబ్జి, సచివాలయ సెక్రటరీ కంచర్ల రఘురాం, పలువురు నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసిన ఎంపిపి

రెంటచింతల..జూన్ 12 .(ప్రజాపాలన ప్రతినిధి) మండలంలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉదయం విద్యార్థులకు



జేవీకే జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపిపి దాసరి చౌడేశ్వరి జేవీకే జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూరాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 1 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 43,10,165 మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ. 1,042.53 కోట్లతో జగనన్న విద్యాకానుక కిట్లను ప్రజా ప్రతినిధుల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జగనన్న ప్రభుత్వం విద్యార్థులుకు నాణ్యమైన బట్టలును, పుస్తకలను, వస్తువులను పంపిణీ చేస్తుందని తెలిపారు. నాడు నేడుతో స్కూళ్ల ఆధునిక దేవాలయాలుగా మారాయని తెలిపారు. మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నియోజకవర్గంలోని అన్ని స్కూళ్లను నాడు నేడుతో యుద్ధ ప్రాతిపదికన ఆధునీకరణ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజల పుష్పవతి రామయ్య,ఎంఈఓ ఐ వెంకటేశ్వర్లు, స్కూల్ కరస్పాండెంట్,హెడ్మాస్టర్ అధ్యాపకులు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## దొండపాడు గ్రామంలో టీడీపీ మేనిఫెస్టో ప్రచారానికి డా.చదలవాడ శ్రీకారం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 12 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట మండలం దొండపాడు గ్రామంలో మహానాడు వేదికగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో ప్రచారానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు,టీడీపీ శ్రేణులతో కలిసి ప్రచారానికి శ్రీకారం చుట్టారు.గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి,బాలకృష్ణ జన్మదినం సందర్భంగా కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేకు కట్ చేసి నందమూరి బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆంజనేయ స్వామి ఆలయంలో టీడీపీ మేనిఫెస్టో ప్రతులను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికి తెలుగుదేశం మేనిఫెస్టో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇంటింటికి తెలుగుదేశం,ప్రతి ఇంట సంక్షేమం అనే నినాదాలతో టీడీపీ కార్యకర్తలు,యువకులు డా.చదలవాడ అరవింద బాబుతో కలిసి టీడీపీ మేనిఫెస్టో ప్రతులను ప్రజలకు పంచి పెట్టారు.పేదల సంక్షేమం,అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.ఈ సంధర్భంగా "5 కోట్ల ఆంధ్రుల "భవిష్యత్తుకు గ్యారెంటీ" ఇస్తూ...తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలు ప్రజలకు వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..... తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాన్య శ్రీ చంద్రబాబు నాయుడు గారు ప్రకటించిన మినీ మేనిఫెస్టో మహిళలను,యువతను వెనకబడిన వర్గాలను విపరీతంగా ఆకట్టుకుంటుందని ప్రతి మహిళకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ,ఆర్టీసీ బస్సుల్లో ప్రతి మహిళకు ఉచిత ప్రయాణం,తల్లికి వందనం పేరుతో ప్రతి తల్లికి ఏడాదికి 15 వేల రూపాయలు,18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క మహిళకు నెలకు 1500 రూపాయలు,యువతకు 25 లక్షల ఉద్యోగాలు,వెనుకబడిన వర్గాల రక్షణకు ప్రత్యేక చట్టం సమాజంలో గొప్ప మార్పులకు నాంది పలకబోతుందని డా.చదలవాడ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు,డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు,నల్లపాటి రాము,పూదోట సునీల్,కొల్లి బ్రహ్మయ్య,కొట్ట కిరణ్,బండారుపల్లి విశ్వేశ్వరరావు,బండారుపల్లి సత్యనారాయణ,మన్నన్ షరీఫ్,మక్కెన ఆంజనేయులు,దండ శివరామకృష్ణ,వసంత ఎల్లమంద,అబ్బూరి శ్రీనివాసరావు,కుమ్మేత కోటి రెడ్డి,అత్తులూరి సుబ్బారావు,చింతిరాల బాలు,గిద్దల వెంకటేశ్వర్లు, దాసరి ఉదయ్ శ్రీ,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పవన్ పర్యటనను విజయవంతం చేయాలి




నరసాపురం, జూన్ 12 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని ఆదివారం రాత్రి స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 14వ తేదీ నుండి చేపట్టనున్న ఉభయగోదావరి జిల్లాల వారాహి యాత్రలో భాగంగా ఈనెల 23, 24వ తేదీలలో నరసాపురం నియోజకవర్గంలో పర్యటించనున్నారని తెలిపారు. ఈ వారాహి యాత్రను పార్టీ నాయకులు, కార్యకర్తలు, జన సైనికులకు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నాయకర్ పిలుపునిచ్చారు. ఈ యాత్రను విజయవంతం చేసేందుకు నియోజకవర్గ నాయకులు, జనసైనికుల తమ విలువైన సలహాలు, సూచనలు అందజేయాలని నాయకర్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరరావు, జక్కం బాబ్జి, ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపికృష్ణ, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, గంటా కృష్ణ, గుబ్బల మార్రాజు, ఆకుల వెంకటస్వామి, నిప్పులేటి తారక రామారావు, కోపల్లి శ్రీనివాస్, వాతాడి రమేష్, పులపర్తి సూర్యనారాయణ, బందెల ఎలీషా, తోట నాని, కౌన్సిలర్లు తోట అరుణ, కొప్పాడి కృష్ణవేణి, భారతి సురేష్, మహిళా నేతలు పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, పిప్పళ్ళ సుప్రజ, కారుమంచి జీవరత్నం, కొల్లాబత్తుల వెంకటేశ్వరరావు, బొమ్మిడి కృష్ణమూర్తి, భారీ సంఖ్యలో నియోజకవర్గ పార్టీ నాయకులు, జన సైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## సీఎం జగన్ మాట ఇస్తేనెరవేరుస్తారు..: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు జూన్ 12 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని జమ్మవరం గ్రామంలో సోమవారం ఉదయం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు -లబ్ధిదారులకు అందుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ మోహన్ రెడ్డి ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా ప్రజల హృదయాలలో స్థానం సంపాదించారన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అందుబాటులో ఉంచేం దుకే గ్రామ సచివాలయ వ్యవస్థను రూపొందించార ని, ఏదైనా సమస్యలు ఉంటే గతంలో సుధూర ప్రాం తాల్లో ఉన్న జిల్లా కేంద్రాలకు -మండల కేంద్రాలకు వెళ్లాల్సిన భారం తగ్గిందన్నారు. నవరత్నాలతో ప్రతి కుటుంబం ప్రభుత్వపరంగా ఏదో ఒక ఆర్థిక భరోసా పొందిందన్నారు ప్రజాప్రతినిధులను ప్రతి ఇంటికి పం పించి పథకాల అమలుపై సమస్యలు తెలుసుకోమ ని- మీ వద్దకు పంపించారని లబ్ధిదారులతో ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మీ ము త్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్ట ర్ షహనాజ్ బేగం, వైస్ ఎంపీపీ ఆదాం, గ్రామ పార్టీ కన్వీనర్ తిరుమల రావు, మాజీ సర్పంచ్ దాసు, ఎం పీటీసీ యాదాల సుజాత, బోడవాడ శీలం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మోడల్ కాలనీలో సాయి బాబాగుడికి 15 వేలు ఆర్థి క సహాయం చేసిన వేమా సురేష్ బాబు



కంచికచర్ల జూన్ 12 ప్రజాపాలన ప్రతినిధి స్థానిక మో డల్ కాలనీ లో వేంచేసియున్న శ్రీ సద్గురు సాయినాథ్ మహారాజ్ ఆలయానికి రంగుల నిమిత్తం పట్టణ వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు 15,000 రూపాయలు ఆలయ పూజా రికి సోమవారం నాడు ఆయన కార్యాలయంలో అం దజేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త న కుటుంబానికి ఆ దేవుడు ఆశీస్సులు ఉన్నంత కా లం తనకు ఉన్నదానిలో కొంత దేవాలయాలకు చర్చి లకు మసీదు లకు, పేద వాళ్ళ కు ఎంతో కొంత సహా యం చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానాని అన్నారు ఈ సందర్భంగా ఆలయ పూజా రి మాట్లాడుతూ తనకు ఉన్నదానిలో కొంత సహాయం చేయాలని ఆలోచన రావడమే గొప్ప విషయం అని, నలుగురికి సహాయపడలనే ఆలోచన రావడమే గొప్ప విషయం అని,ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉం టాయని, ఇలాంటి సహయలు చేస్తూ ఉన్నత స్థాయి కి చేరాలని కోరారు. తాను ఇప్పటికీ అన్న అని ఇంటి తలుపు తట్టిన ప్రతి ఒక్కరికి నీ నా భేదం లేకుండా వారికి కావలసిన సహాయం చేస్తు ఉన్నదానిలో ఆర్థిక సహాయం, చేస్తూ ప్రజలలో మంచి నాయకుడుగా, అందరివాడుగా నిలిచిన తన ఉదర స్వభావాన్ని చా టుకున్న నాయకుడు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు

## జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసిన సర్పంచ్ వేల్పుల పద్మకుమారి



పెనుగంచిప్రోలు జూన్ 12 ప్రజా పాలన ప్రతినిధి గ్రా మములోని ఎంపీపీస్ మెయిన్, ఎంపీపీస్ గర్ల్స్ ,ఎం పీపీస్ఈస్ట్,ఎంపీపీస్ టిస్ పాఠశాలల నందు ముఖ్య అతిధిగా మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు విద్య కానుక కిట్లను అందజేశారు ఈసందర్భంగా ఆమె మా ట్లాడుతూ అందరికీ నాణ్యమైన పుస్తకాలు బట్టలు, బూట్లు ఇస్తున్నామన్నారు. బట్టల కుట్టుకూలి కూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రైవేట్ బడులకు దీటుగా ప్రభుత్వా బడులు నడుస్తున్నాయన్నారు. విద్యకు పె ద్ద పీట వేస్తూన్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డని కొనియా డారు. చదువు ద్వారా బాల బాలికలకు మంచి చేస్తు న్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డని అన్నారు ఎన్నడూ లేని విధంగా స్కూల్ తెరిచిన రోజే విద్యాకానుక ఇవ్వ డం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమములో ఎంపీ టీసీ సభ్యురాలు జంగం వీరమ్మ మండల మహిళ సమా ఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ కోతలతో ప్రజలకు నరకం: ఎంఏ షరీఫ్



నరసాపురం, జూన్ 12 (ప్రజాపాలన ప్రతినిధి) : గత నాలుగేళ్ళ పాలనలో 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన వైసీపీ ప్రభుత్వం రాత్రి, పగలు తేడా లేకుండా విద్యుత్ కోతలతో సామాన్య ప్రజలకు నరకం చూపిస్తున్నారని శాసనమండలి మాజీ చైర్మన్, తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్, నరసాపురం నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకుడు కొవ్వలి రామ్మోహన్ నాయుడు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి లు విమర్శించారు. సోమవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో రాత్రి పగలు తేడా లేకుండా ఎడాపెడా విద్యుత్ కోతలతో సమస్య వర్ణించలేని విధంగా ఉందని సామాన్య ప్రజలు కాయ కష్టం చేసుకుని ఇంటికి వచ్చేసరికి కరెంటు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. విద్యుత్ కోతలతో చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు కంటిమీద కునుకులేక తీవ్ర అవస్థలు పడుతున్నారని ఎండ తీవ్రతకు తోడు కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని గంటలకు విద్యుత్ కోతలతో మోటార్లు పనిచేయక త్రాగునీటికి కూడా అవస్థ పడాల్సిన పరిస్థితి నెలకొందని గంటలకొద్దీ విద్యుత్ కోతలతో నర్సరీ రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలలో మునిగి పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటవ తేదీన తీయవలసిన కరెంట్ రీడింగ్ వారం నుండి పదిరోజులు ఆలస్యంగా తీయడం వలన యూనిట్లు పెరిగి బిల్లులు భారీగా వస్తున్నాయని సకాలంలో రీడింగ్ తీయాలని, పాడైన పాత ట్రాన్సుఫార్మర్ల స్థానంలో కెపాసిటీ పెంచి కొత్తవి ఏర్పాటు చేయాలని, తక్షణమే విద్యుత్ కోతలను ఆపాలని, శిథిలావస్థకు చేరిన ఇనుప కరెంటు స్తంభాలను తొలగించి నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, అధికారి అనంతరామారావు, షేక్ హుస్సేన్, తాడివాడ రమేష్ బాబు, గునిశెట్టి రామకృష్ణ, మహిళా నేతలు తిరుమాని శశిదేవి, కొలచన శ్రీ పద్మ, గుడాల సునీత, పెమ్మాడి శశి, బస్వాని నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గోకవరంలో శ్రీ స్కంద బాలాజీ సూర్యదేవాలయం నిర్మాణం కోసం హనుమాన్ జంక్షన్ వాసి కొఠాని కేశవరావు రూ 1,18,118 లు విరాళం : సాయి బాబా



గోకవరం ప్రజా పాలన జూన్ 12: ఏజెన్సీ ముఖద్వారం మండల కేంద్రమైన గోకవరం మేజర్ పంచాయతీ పరిధిలో సనాతన ధర్మ ప్రబోధనా సమితి ఆధ్వర్యంలో స్థలదాత అక్షింతల రాణి రాజా దంపతుల ప్రోత్సాహంతో దాతల ఆర్థిక సహాయంతో నిర్మాణం జరుగుతున్న శ్రీ స్కంద బాలాజీ సూర్యదేవాలయం నిమిత్తం హనుమాన్ జంక్షన్ కు చెందిన కొఠాని కేశవరావు వారి తండ్రి కీ,,శే అనంతానందగిరి స్వామి జ్ఞాపకార్థం 1,18,118/రూ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబు కు ఫోన్ పే ద్వారా పంపినట్లు తెలిపారు. సోమవారం తోట సాయిబాబు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గోకవరం మండల ప్రజానీకానికి భగవద్గీత భోధన ద్వారా ఆధ్యాత్మిక చింతన పరిచయం చేసిన మహా పురుషులు అనంతానందగిరి స్వామి వారని వారు ప్రసాదించిన జ్ఞాన భిక్ష కారణంగానే నేడు గోకవరం మండలంలో ఆధ్యాత్మిక శోభతో వెలుగొందుతోందని అన్నారు. మండలంపై ఉన్న ప్రీతి కారణంగా విశేషించి వారి శిష్య పరంపరలో వచ్చిన తాను చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలనే లక్ష్యంతో విరాళం అందించారన్నారు.

## 'హరిహర వీరమల్లు' పరిస్థితి ఏమిటి ?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ – క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ సినిమా 'హరిహర వీరమల్లు'. అయితే, ఈ సినిమా షూటింగ్ కి ప్రస్తుతం బ్రేక్ పడిన సంగతి తెలిసిందే. మరి హరిహర వీరమల్లు కొత్త షెడ్యూల్ ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ? అంటూ ఫ్యాన్స్ మెసేజ్ లు చేస్తూ ఉన్నారు. మరోవైపు పవన్ రాజకీయ యాత్ర కోసం సన్నాహాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో 'హరిహర వీరమల్లు' కొత్త షెడ్యూల్ పరిస్థితి ఏమిటి ? అనేది ప్రస్తుతం హాట్ టాపిక్. ఐతే, జూలైలో పది రోజుల పాటు పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' కోసం డేట్స్ కేటాయించాడని టాక్. జూలైలో జరగబోయే షెడ్యూల్ లో పవన్ కళ్యాణ్ పై ఓ యాక్షన్ ఎపిసోడ్ ను షూట్ చేయనున్నారు. ఇప్పటికే ఈ యాక్షన్ ఎపిసోడ్ తాలూకు సెటప్ ను మొత్తం రెడీ చేశారు. కాగా మొఘల్ కాలం నాటి ఫిక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమాలో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఓ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే ఈ మూవీలో హీరోయిన్ గా నిధి అగర్వాల్ నటిస్తోంది. ఈ సినిమాని పాన్ ఇండియా సినిమాగా తీసుకురానున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత ఏ ఎం రత్నం ఈ సినిమాని భారీగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం పవన్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## భోళా శంకర్'లో మెయిన్ హైలైట్స్ అవే




టాలెంటెడ్ డైరెక్టర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా 'వేదాళం' రీమేక్ 'భోళా శంకర్' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో కీర్తి సురేష్, చిరంజీవికి చెల్లెలిగా నటిస్తోంది. అయితే, ఈ సినిమా గురించి ఓ క్రేజీ అప్ డేట్ వినిపిస్తోంది. సినిమాలో మెగాస్టార్ కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుందని.. ముఖ్యంగా మెగాస్టార్ – వెన్నెల కిషోర్ – కమెడియన్ సత్య – హైపర్ అది ల మధ్య వచ్చే కామెడీ సీన్స్ మెయిన్ హైలైట్ గా నిలుస్తాయని.. ఈ సీన్స్ లో వింటేజ్ చిరంజీవి గుర్తుకు వస్తారని తెలుస్తోంది. ఇక మెగాస్టార్ తన కెరీర్ లో 'భోళా శంకర్' పాత్ర కోసం పూర్తి డిఫరెంట్ లుక్ లో కనిపించబోతున్నారు. మెహర్ రమేష్ కూడా ఈ సినిమా స్క్రిప్ట్ ను బాగా డిజైన్ చేశాడు. కథలోని మెయిన్ ఎమోషన్స్ అన్నీ అద్భుతంగా వచ్చాయట. ఎంతైనా హీరోలను స్టైలిష్ గా చూపించడంలో మెహర్ రమేష్ కి మంచి టాలెంట్ ఉంది. మరీ మెగాస్టార్ ను మెహర్ రమేష్ ఎంత కొత్తగా చూపిస్తాడో చూడాలి. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన కంటెంట్ ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది.

## నేను సైతం అంటూ ముందుకు వచ్చిన అనన్య బిర్లా



ప్రభాస్ హీరో గా నటించిన ఆదిపురుష్ సినిమా ఈనెల 16న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేయబోతున్న విషయం తెల్సిందే. రామాయణం ఇతివృత్తంతో రూపొందిన ఈ సినిమా ను జనాల్లోకి తీసుకు వెళ్లేందుకు.. అందరూ ఈ సినిమా ను చూడాలనే ఉద్దేశ్యంతో ఎంతో మంది మంచి మనసు చేసుకుని... పెద్ద మనసు చేసుకుని ముందుకు వస్తున్నారు. ఇటీవలే ప్రముఖ బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ ఈ సినిమా ను పది వేల మంది అనాధ పిల్లల కు చూపించబోతున్నట్లుగా ప్రకటించి టికెట్లు బుక్ చేసిన విషయం తెల్సిందే. ఆయన దారి లో ఇప్పుడు ప్రముఖ గాయని అనన్య బిర్లా కూడా ఏకంగా పది వేల టికెట్లు బుక్ చేసి పిల్లల సేవా సంస్థల కు మరియు అనాథాశ్రయాల కు అందించబోతుంది. ప్రముఖ వ్యాపార వేత్త కుమార్తె అయిన కుమార మంగళం బిర్లా కూతురు అయిన అనన్య బిర్లా ఈ మధ్య కాలం లో బాలీవుడ్ లో సింగర్ గా బిజీ బిజీ గా ఉన్న విషయం తెల్సిందే. సింగర్ గా అనన్య బిర్లా మంచి పేరును దక్కించుకున్నారు. ఇప్పుడు ఆదిపురుష్ సినిమా యొక్క టికెట్లు పది వేల మందికి అందించడం ద్వారా ఆమె మంచితనం చాటుకున్నారు. ఆదిపురుష్ సినిమా ను కేవలం రణబీర్ కపూర్.. అనన్య బిర్లా మాత్రమే కాకుండా ఇంకా ఎంతో మంది తాము చూపిస్తాము అంటూ ముందుకు వస్తున్నారు. అనన్య నేను సైతం అంటూ ఆదిపురుష్ టికెట్ల ను బుక్ చేయడం తో విడుదల వరకు ఇంక ఎంత మంది వస్తారో చూడాలి. ఇటీవలే శ్రేయాస్ మీడియా అధినేత శ్రీనివాస్ కూడా ఖమ్మం జిల్లా మొత్తం లోని రామాలయాల్లో 101 టికెట్స్ చొప్పున ఆదిపురుష్ టికెట్ల ను ఉచితంగా ఇవ్వబోతున్నట్లు ప్రకటించబోతున్నారు. ఆదిపురుష్ సినిమా కి ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా ఎంతో మంది ఈ సినిమా యొక్క టికెట్లు ఉచితంగా ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. విడుదల కు మరో నాలుగు రోజుల సమయం ఉండగా ముందు ముందు మరింత మంది ఈ మంచి పని లో చేయి కలిపే అవకాశాలు ఉన్నాయి.

## సమంత కి స్టార్ ఆఫర్లు రావట్లేదా..?



ఏమాయ చేసావె సినిమా నుంచి సౌత్ ఆడియన్స్ ను ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ని మాయ చేస్తూనే ఉంది సమంత. ఒక హీరోయిన్ గా తన కెరీర్ పీక్స్ లో ఉన్న టైం లోనే హీరో ని పెళ్లాడటం రెండు మూడేళ్లు అయ్యేలోగా అతని తో డైవర్స్ అవడం సమంత కెరీర్ ని రిస్క్ లో పడేసింది. ఎలాగోలా కొద్దిగా గ్యాప్ ఇచ్చి తిరిగి సినిమాల్లో బిజీ అయ్యేలోగా మయోసైటిస్ అనే వ్యాధి వల్ల కొన్నాళ్లు బాధపడింది. అయినా కూడా వచ్చిన అవకాశాల ను వదలకుండా చేస్తూ వస్తుంది సమంత. తెలుగు లో ప్రయోగాత్మక సినిమాలు చేయాలని ఫిక్స్ అయిన సాం శాకుంతలం రిజల్ట్ షాక్ ఇవ్వడంతో ఆలోచనలో పడింది. మరోపక్క బాలీవుడ్ లో సమంత కు వరుస అవకాశాలు వస్తున్నాయి. ఆల్రెడీ అక్కడ వెబ్ సీరీస్ సినిమాలు సైన్ చేసిన సమంత తనని ఇంతగా ఆదరించిన తెలుగు ఆడియన్స్ ని మిస్ చేసుకోవాలని అనుకోవట్లేదు. అందుకే సమంత తెలుగు లో కూడా కొనసాగించాలని అనుకుంటుంది. కానీ అమ్మడికి ఇక్కడ సరైన ఆఫర్లు రావట్లేదు. అసలు స్టార్ హీరోలైతే సమంత ని అసలు పట్టించుకోవట్లేదని తెలుస్తుంది. దర్శక నిర్మాతలు ఎవరైనా సమంత ని రిఫర్ చేసినా నో నో అనేస్తున్నారట. సమంత ఏం చేసినా సరే అదో నెగటివిటీ ఏర్పడేలా చేస్తుంది. అది తన తప్పు కాకపోయినా సరే ఆమె ని టార్గెట్ చేస్తూ వస్తున్నారు. అందుకే స్టార్ హీరోల సినిమాల్లో సమంత కి తీసుకోవడానికి ఆలోచిస్తున్నారు. అయితే సమంత మాత్రం ఎవరు అవకాశం ఇచ్చినా ఇవ్వకపోయినా తన మార్క్ సినిమా లతో అలరించాలని ఫిక్స్ అయ్యింది. అంతేకాదు యువ హీరోల సినిమాల్లో నటించి తన సత్తా చాటాలని చూస్తుంది. ఇప్పటికే సిద్ధు జొన్నలగడ్డ సినిమా కు సమంత సైన్ చేసినట్టు తెలుస్తుంది. ఈ సినిమా ను నందిని రెడ్డి డైరెక్ట్ చేస్తున్నారు. డీజే టిల్లు తో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న సిద్ధు వరుస ఛాన్స్ లు అందుకుంటున్నాడు. ఇప్పుడు ఏకంగా సమంత తో జత కడుతున్నాడు. ఇదేకాదు సమంత మరో యంగ్ హీరో సినిమా లో కూడా నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తుంది. యంగ్ హీరోల తో నటిస్తూ కెరీర్ మళ్లీ కొత్తగా మొదలు పెట్టిన ఫీలింగ్ కొనసాగించాలని అనుకుంటుంది సమంత. మరి సమంత ఈ కొత్త నిర్ణయం ఆమె కెరీర్ ని ఎలా తీసుకెళ్తుంది అన్నది చూడాలి. నందిని రెడ్డి తో సమంత ఆల్రెడీ జబర్దస్త్ ఓ బేబీ సినిమాల్లో నటించింది. ఈ సారి వారిద్దరు కలిసి హ్యాట్రిక్ సినిమా చేస్తున్నారు.

## సామజవరగమన విడుదల తేదీ ఫిక్స్..




ఆయన నటించిన సామజవరగమన సినిమా విడుదల కు రెడీ అయ్యింది. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమా ను ఈ నెల 29వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఎప్పుడూ విభిన్న కథల తో సందడి చేస్తుంటాడు హీరో శ్రీ విష్ణు. ఎలాంటి హడావిడి లేకుండా థియేటర్ కి వచ్చి సింపుల్ గా హిట్ కొట్టేస్తూ ఉంటాడు. కొద్ది కాలంగా ఆయన కూడా హిట్ లకు దూరమయ్యాడు. రాజరాజ చోర బాగా ఆడినా ఆ తర్వాత వచ్చిన అర్జునా ఫల్గునా భళా తందనానలు డిజాస్టర్ అయ్యాయి. అందుకే ఈ సారి కాస్త జాగ్రత్త.. సమయం తీసుకొని మరి సామజవరగమన అనే సినిమా తో మన ముందుకు రావడానికి రెడీ అయ్యాడు. ఈ సినిమా కి రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించారు. ఈ సినిమా నిజాని కి మే 18న విడుదల కావాల్సి ఉంది. అయితే కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. తాజాగా మూవీ కొత్త డేట్ ని ప్రకటించారు. కాగా ఇపపటికే విడుదల చేసిన ట్రైలర్ టీజర్ విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఫుల్ కామెడీ మూవీ అనే విషయం స్పష్టంగా అర్థమౌతోంది. దానికి తోడు ప్రేమ కథ కూడా కావడం విశేసం. బాలు ఉరఫ్ బాలసుబ్రమణ్యం ఏషియన్ మల్టీప్లెక్సులో టికెట్ కౌంటర్ ఉద్యోగి. చిన్నప్పటి నుంచి ఒక అమ్మాయిని ప్రేమిస్తాడు. చివరికి ఆ అమ్మాయి వచ్చి అతని కి రాఖీ కడుతుంది. అలా ప్రతి అమ్మాయి అతనికి రాఖీ కడుతూనే ఉంది? మరి తర్వాత అతనికి జీవితం లోకి అతని ని ప్రేమించే అమ్మాయి అడుగుపెడుతుంది? మరి ఆ ప్రేమైనా విజయవంతమౌతుందా? ఆమె కూడా రాఖీ కడుతుందా? అతని జీవితం లో ప్రేమ అనేది రాసిపెట్టి ఉందా లేదా కథ ఆధారంగా ఈ మూవీని ఆసక్తిగా తెరకెక్కిస్తున్నారు. మామూలు గానే శ్రీ విష్ణు లో కామెడి టైమింగ్ చాలా ఎక్కువ. మరి ఆ కామెడీ టైమింగ్ ని ఈ సినిమా లో డైరెక్టర్ ఎంత వరకు ఉపయోగించుకున్నారో తెలియాలంటే.. సినిమా విడుదల అయ్యే వరకు వేచి ఉండాల్సిందే. ఈ సినిమా లో రెబ్బా మోనికా జాన్ హీరోయిన్ గా నటిస్తోంది.


ఊహ తెలిసినప్పటి నుంచి ప్రేమించిన ఓ అమ్మాయి వచ్చి సడెన్ గా రాఖీ కడితే ఏ అబ్బాయి అయినా తట్టుకోగలడా? సరే అని తట్టుకొని నిలపడితే ఇష్టపడిన ప్రతి అమ్మాయి వచ్చి రాఖీ కడితే..? స్టోరీ చాలా డిఫరెంట్ గా ఉంది కదా ఇలాంటి కథ తోనే ప్రేక్షకుల ను అలరించడానికి రెడీ అవుతున్నాడు హీరో శ్రీ విష్ణు.

## మరోసారి జోడీ కట్టిన అల్లు అర్జున్, త్రివిక్రమ్ శ్రీనివాస్

గత కొన్ని రోజులుగా, తెలుగు ఓటిటి ప్లాట్‌ఫారమ్ ఆహా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కి సంబంధించిన అద్భుతమైన ప్రకటనను టీజ్ చేస్తోంది. ఎట్టకేలకు ఈరోజు ఈ వార్తను వెల్లడించింది. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్, నటుడు అల్లు అర్జున్ మరోసారి జోడీ కట్టినట్లు ఆహా వీడియో ప్రకటించడం జరిగింది. జూన్ 14, 2023న ప్రారంభోత్సవం జరగనున్న AAA సినిమాస్ (ఆసియన్ అల్లు అర్జున్ సినిమాస్) కోసం, ఒక వాణిజ్య ప్రకటన కోసం వారిద్దరూ కలిసి వచ్చారు. అయితే, అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. వర్క్ ఫ్రంట్‌లో, అల్లు అర్జున్ తదుపరి పుష్ప 2: ది రూల్‌లో కనిపించనున్నాడు. త్రివిక్రమ్ శ్రీనివాస్ గుంటూరు కారం చిత్రం నెక్స్ట్ షెడ్యూల్ కోసం సిద్ధమవుతున్నాడు.









Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989